

నిష్పక్షపాత వార్తల దినపత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



బుధవారం 11-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 269 రూ॥ 6.00


## వందల కోట్ల బకాయిలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు "వేల కోట్లు గండి కొట్టిన"

## తిమింగలాల వివరాలు త్వరలో మీ "నేటిధాత్రి"లో





# రంగంలోకి కేంద్రం...

# పడుతోంది మిల్లర్ల భరతం?




## "నేటిధాత్రి" కథనానికి కదిలిన కేంద్రం!








మిల్లు యజమాని బంధువు ఇంట్లో సోదాలు నిర్వహిస్తున్న ఈడీ అధికారులు



మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

## "ఈడి" రంగంలోకి దిగింది మిల్లర్ల ఇళ్లపై మెరుపు దాడి మొదలైంది.

## "నేటిధాత్రి" కథనాలతో "ఈడి" రంగంలోకి దిగుతుందని మిల్లర్లు ఊహించలేదు.

అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలించిన అక్రమ మిల్లర్లు

రాష్ట్ర ప్రభుత్వాన్ని, పాలక పెద్దలను నమ్ముకొని తప్పించుకోవాలనుకున్న మిల్లర్లు?

వడ్లు తీసుకున్నారు.. బియ్యం అమ్ముకున్నారు.

- లెక్కలు చెప్పకుండా తప్పించుకు తిరుగుతున్నారు.
- ఆస్తులు సంపాదించుకుంటూ ప్రభుత్వాన్ని మోసం చేస్తూ వస్తున్నారు.
- అన్నింటిపై "నేటిధాత్రి" దృష్టి పెట్టింది?
- జరుగుతున్న మోసాలన్నిటి లెక్కలు తెల్చాలని కేంద్రాన్ని "నేటిధాత్రి" కోరింది.

## "జిఎం వుండగా దిగులెందుకు దండగ" అనే "నేటిధాత్రి" కథనానికి స్పందన.

## "నేటిధాత్రి" కథనానికి శీఘ్రంగా కదిలిన కేంద్రం..చక చక రంగంలోకి దిగిన "ఈడి".

# మిలర్ల అక్రమాలపై పదేళ్లకు పైగా "నేటిధాత్రి" అనేక కథనాలు!

- సమయం వచ్చింది...లెక్కలు తేలే తరుణం ఆసన్నమైంది.
- దశాబ్ద కాలంగా జరుగుతున్న మోసాలు వెలుగులోకి రానున్నాయి.
- మిల్లర్లపై జులిపిస్తున్న "ఈడి" కొరడా?
- "ఈడి" దిగింది.. లెక్క తేల్చనుంది!
- అక్రమ మిల్లర్ల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.
- తప్పించుకోలేనంత ఇరుక్కున్నారు?

"నేటిధాత్రి" మొదటినుంచి హెచ్చరిస్తూనే వుంది?

- పదేళ్లకు పైగా అప్పనంగా ప్రభుత్వాన్ని మోసం చేస్తూ వచ్చారు?
- ప్రభుత్వం ఉదాసీనతను అలుసుగా చేసుకున్నారు.
- బియ్యం పెట్టాల్సి రావడంతో వక్ర మార్గం ఆలోచించారు.
- అమ్ముకున్న బియ్యానికి వచ్చే పంటలో లెక్క చూపిస్తామన్నారు.
- ఇక్కడే అసలు దొంగలు దొరికిపోయారు.
- "ఈడి" దాడుల దాకా తెచ్చుకున్నారు.
- ఇంత కాలపు పాపానికి ఇప్పుడు ఇరుక్కున్నారు.
- "ఈడి" రంగంలోకి దిగుతుందని ఊహించలేదు.
- "నేటిధాత్రి" ఎన్ని సార్లు చెప్పినా చెవికెక్కించు కోలేదు.

హైదరాబాద్, నేటిధాత్రి:

ఎంతటి దూర ప్రయాణమైనా ఒక అడుగుతోనే మొదలుకావాలి. ఎంత పెద్ద గ్రంథమైనా ఒక్క అక్షరంతోనే మొదలు పెట్టాలి. అలా మీడియా రంగంలో అలుపెరగని ప్రయాణం తోపాటు, అనేక వార్తలకు కేరాఫ్‌గా నేటిధాత్రి నిలిచింది. అనేక వార్తలను రాసింది. అనేక విజయాలను చూసింది. అనేక సమస్యల పరిష్కారంలో కీలక భూమిక పోషించింది. అనేక చిక్కుముడులను చేదించింది. ప్రజా సమస్యలను వెలుగులోకి

12లో




నిష్పక్షపాతం నిర్భయం నిజయితీ
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం
# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక





బుధవారం 11-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 269 రూ॥ 6.00





# ఓటరు దేవుళ్ల చేతిలో అభ్యర్థుల భవితవ్యం

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive









- ముగిసిన హోరాహోరీ ప్రచార సందడి
- ప్రధాన పార్టీలను పీడిస్తున్న రెబెల్స్ బెడద
- గెలుపు టెన్షన్‌తో మంత్రులు ఉక్కిరిబిక్కిరి
- సక్సెస్ కాని మంత్రుల పదవులు వూడటం ఖాయం
- మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు మున్సిపల్ ఎన్నికలే గీటురాయి

- “పంచాయతీ స్ఫూర్తి” బీఆర్ఎస్‌ను ప్రోత్సహించేనా?
- ఎక్కువ సీట్లు గెలవకపోతే బీఆర్ఎస్ మరింత బలహీనపడటం ఖాయం
- బీఆర్ఎస్ పనితీరు బాగుంటే రేవంత్ నాయకత్వానికి ఇబ్బంది
- స్థిరంగా ఓటు బ్యాంకును పెంచుకునే వ్యూహంతో బీజేపీ
- అధికారానికి సుదీర్ఘ ప్రణాళికలు
- ప్రతి ఎన్నికను ఒక నిచ్చెన మెట్టుగా పరిగణించే వ్యూహం

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసింది. 11వ తేదీన ఓటరు దేవుళ్లు బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. కౌంటింగ్ జరిగే 13వ తేదీన ఎవరు విజేతలో, ఎవ రు పరాజితులో తేలనుంది. ఇక పార్టీల పరంగా చూస్తే మూడు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఎన్నికల రణరంగంలో హోరాహోరీగా ప్రచార పోరాటాన్ని నిర్వహించాయి. విద్యావంతులు అధికంగా వుండే పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ ద్వారా వ్యక్తమయ్యే ప్రజాభిప్రాయం, అధికార పార్టీ పనితీరుకు నిదర్శనంగా, విపక్ష పార్టీలు పుంజుకోవడానికి కీలక మలుపు అవకా శంగా పరించబడుతున్నాయి.

కాంగ్రెస్ పార్టీ పరంగా 2023 అసెంబ్లీ ఎన్నికల గెలుపును సుస్థిరం చేసుకునే అవకాశాన్ని ఈ మున్సిపల్ ఎన్నికలు కలిగిస్తున్నాయి. పంచాయతీ ఎన్నికలు పార్టీల గుర్తులతో జరగకపోవడం వల్ల కేవలం తాము మద్దతిచ్చిన అభ్యర్థుల విజయాలపై పార్టీ బలాన్ని అంచనా వేసినా, పార్టీ గుర్తు పై ఎన్నికలు జరగనందువల్ల పార్టీలు గెలిచిన అభ్యర్థులను తమవారిగానే ప్రచారం చేసుకోవ డం సహజం. మున్సిపల్ ఎన్నికలు అందుకు భిన్నం కనుక కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఒక లిట్మస్ టెస్ట్‌గా ఈ ఎన్నికలను పరిగణించవచ్చు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గత రెండేళ్లుగా అమ లు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై పట్టణ ప్రజల అభిప్రాయం సుస్పష్టంగా వెల్లడికానుం ది. కాగా ఈ ఎన్నికలు రేవంత్ ప్రభుత్వంలోని మంత్రుల పనితీరుపై కూడా ఇక విస్పష్ట అభి ప్రాయానికి రావడానికి దోహదం చేస్తాయి. ఇక ఈ ఎన్నికల ఫలితాలు మంత్రివర్గ పునర్వ్యవస్థీ కరణపై ప్రభావం చూపగలదు కూడా. ఎందుకంటే ఎక్కువమంది అభ్యర్థులను గెలిపించుకోలేని మంత్రులు, పనితీరు బాగాలేదన్న కారణంగా పదవులు కోల్పోయే పరిస్థితి ఏర్పడవచ్చు. అదే ఎక్కువ అ భ్యర్థులు గెలిపించుకున్న మంత్రులకు ప్రమోషన్ లేదా యథాతథ స్థితి కొనసాగవచ్చు. ఈ ఎన్నికల ఫలితాల ద్వారా తమ ఎమ్మెల్యేలు, మంత్రులపై ప్రజల్లో నెలకొన్న సానుకూల, ప్రతికూలతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక విస్పష్ట అభిప్రాయానికి రావడానికి దోహదం చేస్తా యనడంలో ఎంతమాత్రం సందేహంలేదు. గత డిసెంబర్‌లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 66% సీట్లను సాధించిన అధికార కాంగ్రెస్, ఈ ఎన్నికల్లో 80 నుంచి 90శాతం వరకు సీట్లను గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకొని ప్రచారం నిర్వహించింది. ఈ ఎన్నికల్లో మొత్తం 2948 మంది అభ్యర్థులను బరిలో నిలిపింది.





ప్రధానంగా కాంగ్రెస్‌తో ఢీ అంటే ఢీ అనే రీతిలో బీఆర్ఎస్ నాయకులు హరీష్‌రావు, కేటీఆర్‌లు అంతా తామై ప్రచారం నిర్వహించారు. గత పంచాయతీ ఎన్నికల్లో సుమారు నాలుగువేల పంచాయతీ స్థానాల్లో గెలుపు సాధించడం పార్టీలో ఒక కొత్త ఉ త్సాహాన్నిచ్చింది. అదే స్ఫూర్తి వీరి ప్రచారంలో కనిపించింది కూడా! పార్టీకి గట్టి పట్టున్న ప్రాంతాలుగా పేరుపడిన గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాల్లో తీవ్ర స్థాయి పోటీని ఎదుర్కొంటున్నది. కాంగ్రెస్ తర్వాత అత్యధికంగా 2878 మంది అభ్యర్థులను రంగంలోకి దించింది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రధానంగా జనసేన,ఫార్వర్డ్ బ్లాక్ (కవిత పలుకుబడి ప్రభావంతో)ల నుంచి ఓట్ల చీలిక ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న ది. పట్టణ ప్రాంతాల్లో పటిష్టమైన ఆధిపత్యాన్ని సాధించాలని ప్రయత్నిస్తున్న కాంగ్రెస్‌ను ఎదుర్కొ నడం బీఆర్ఎస్ నాయకత్వానికి పెద్ద సవాలుగా మారిందనే చెప్పాలి. ఇక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉత్తర ప్రాంతాల్లో బీజేపీ బలీయంగా వున్న నేపథ్యం కొన్ని కార్పొరేషన్లలో బీఆర్ఎస్ విజయా వకాశాలను గణనీయంగా తగ్గించే పరిస్థితి కనిపిస్తోంది. అందువల్ల కరీంనగ్‌లోని 66 డివిజన్ల లో బీజేపీ, కాంగ్రెస్‌లు, గులాబీ పార్టీ విజయావకాశలపై గట్టి ప్రభావం చూపే అవకాశముంది. ఇక నల్గండ & రామగుండం ప్రాంతాల్లో కాంగ్రెస్ పటిష్టంగా వుండటం బీఆర్ఎస్‌కు ఇబ్బందికరమే. ఇక మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య త్రిముఖ పోటీ వుండనుంది.



ఈ ఎన్నికల్లో బీజేపీ ఉనికిని గట్టిగా చాటాలన్న ఉద్దేశంతో ఆ పార్టీ నాయకులు గట్టిగా చమటో డ్చారు. మొత్తం 116 మున్సిపాలిటీల్లో 70ని గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. నిజానికి తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణ ప్రాంతాల్లో బీజేపీకి గట్టి పట్టుండటం గమనార్హం. 2024 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ 35శాతం ఓట్లు సాధించింది. ఈ ఉత్సాహంతో ఇప్పుడు తన ఓట్ల శాతాన్ని మరింత పెంచుకొని సుస్థిరత సాధించాలన్న లక్ష్యంతో బీజేపీ నాయకత్వం వ్యూహాత్మకంగా ప్రచారాన్ని నిర్వహించింది. రానున్న కాలంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ మాత్ర మేనన్న స్థాయికి పార్టీని పటిష్టం చేయాలన్న వ్యూహంతో బీజేపీ నాయకులు ముందుకెళుతున్నా రు. ఈ ఎన్నికల్లో తెలంగాణ నాయకత్వం, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవిస్, బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్‌లను పార్టీకి పట్టున్న ప్రాంతాల్లో ప్రచారం కోసం రంగంలోకి దించడం గమనార్హం. అయితే పార్టీ నాయకులు తమ ప్రచారంలో కేంద్ర ప్రభుత్వ పథకాలైన స్వచ్ఛ భారత్, స్మార్ట్ సిటీల వంటి అంశాలపైనే ఎక్కువగా దృష్టి కేంద్రీకరించడం గ మనార్హం. గతపంచాయతీ ఎన్నికల్లో బీజేపీ సుమారు వెయ్యి సర్పంచ్ స్థానాలను గెలుచుకోవ డాన్ని గమనిస్తే,పట్టణ ప్రాంతాల్లో పట్టును ప్రదర్శిస్తున్న పార్టీ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోవచ్చునన్న ఆశాభావం కమలనాథుల్లో కనిపిస్తోంది. ప్రస్తుతం బీజేపీ హైదరాబాద్, ఉత్తర తెలంగాణ ప్రాం తాల్లో బలంగా వుంది. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ పనితీరు ఇంకా సంతృప్తికరంగా లేదు. పంచాయతీ ఎన్నికల్లో మూడోస్థానంలో నిలవడం, దీన్ని స్పష్టం చేస్తోంది. దీనికి తోడు పార్టీకి ఈసారితిరుగుబాటు అభ్యర్థుల బెడద ఇబ్బంది కలిగించేదిగా మారింది. ఈ నేపథ్యంలో రెబెల్ అభ్యర్థులు రంగంలోనుంచి తప్పుకోకపోతే పదిహేనేళ్లపాటు సస్పెన్షన్ వేటు తప్పదని పార్టీ నాయకత్వం హెచ్చరించడం గమనార్హం.



ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు రెబెల్ అభ్యర్థుల బెడదలను ఎదుర్కొంటున్నాయి. ఇప్పుడు ఒకే పార్టీకి చెందిన అభ్యర్థులు రంగంలో వుండటం, ఓట్లు చీలిపోయి మూడో అభ్యర్థి గెలిచే అవకాశాలుండటం పార్టీ నాయకత్వాలకు పెద్ద తలనొప్పి గా మారింది. ప్రస్తుతం రెబెల్ అభ్యర్థుల బెడద కాంగ్రెస్‌కు అధికంగా వుంది. మంత్రులు తమ నియోజకవర్గాల్లో అత్యధిక స్థానాలు సంపాదించకపోతే పదవులకు ముప్పు తప్పదని రేవంత్ హెచ్చరించిన నేపథ్యంలో, గెలుపుకోసం పోరాడటంతోపాటు ఈ రెబెల్ అభ్యర్థుల సమస్య మంత్రులను తీవ్ర ఒత్తిడికి లోను చేస్తున్నది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాలకు చెందిన సీనియర్ నాయకులు రెబెల్ అభ్యర్థులను బుజ్జగించడంలో కృతకృత్యులైనా, ధిక్కరించి ఎన్నికల్లో నిలబడిన ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు ఇబ్బందులు తప్పని పరిస్థితి నెలకొంది. ఇక బీజేపీ నాయకత్వం క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని చేసిన హెచ్చరిక పూర్తిస్థాయిలో పనిచేయలేదు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గుర్తులుంటాయి కనుక, అధికారికంగా బీ–ఫారం ఇచ్చిన అభ్యర్థులనే పార్టీ అభ్యర్థులుగా గుర్తించి ఓట్లు వేయాలని ఆయా పార్టీల నాయకులు ప్రచారం చేశారు. ఇదెంతవరకు ఫలిస్తుం దన్నది ఎన్నికలే తేల్చాలి. నిజం చెప్పాలంటే ఏదైనా ఒక పార్టీనుంచి ఎక్కుమంది రెబెల్స్ పోటీలో వున్నారంటే క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత సామర్థ్యం బలహీనంగా వున్నట్టేనన్నది ఒక విశ్లేషణ. అంటే దీన్ని పార్టీ నియంత్రణ కోల్పోవడంగా భావించాలి. ఒకవేళ ఎన్నికల్లో రెబెల్ అభ్యర్థులే ఎక్కువ సంఖ్యలో విజయం సాధిస్తే, వారిని తిరిగి పార్టీలోకి తీసుకోక తప్పదు. ఎందుకంటే అది పార్టీ మనుగడకు చాలా ముఖ్యం. ఒకవేళ అటువంటి విజయాలు ఎక్కువగా వుంటే, సమర్థులైన అభ్యర్థుల ఎంపికలో, పార్టీ నాయకత్వం ఘోరంగా విఫలం కావడమో లేక పార్టీ పైస్థాయిలో లాబీలు విపరీతంగా జరిగాయనో అర్థం చేసుకోవాలి. ఏ పార్టీ అయినా ఇటువంటి పరిస్థితుల్లో ప్రత్యర్థి పార్టీపై బలమైన ఆరోపణలతో ముందుకెళ్లడం కష్టం. ప్రతి దశలో పార్టీ విజయావకా శాలను ఈ రెబెల్స్ దెబ్బకొట్టగలరు. అదీకాకుండా స్థానిక ఎన్నికల్లో, చాలా సందర్భాల్లో పార్టీకంటే అభ్యర్థుల వ్యక్తిగత ప్రతిష్ట కీలకంగా మారుతుంది. ఇందుకు ప్రధాన కారణం వార్డు పరిధి తక్కువగా వుండటమే! ఏది ఏమైనా, ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత తెలంగాణ పట్టణ ప్రాంతాల్లో హడావిడి తగ్గి ఒక్కసారిగా నిశ్శబ్దం ఆవరించింది. పార్టీ ఏదైనా స్థానిక సమస్యల పరిష్కారంలో శ్రద్ధ చూపిన గత కార్పొరేటర్లకు విజయావకాశాలు అధికంగా వుంటాయి. ఇదే సమ యంలోగతంలో వైఫల్యం చెందిన కార్పొరేటర్లు ప్రజా వ్యతిరేకతను ఓట్ల రూపంలో ఎదుర్కొనక తప్పదు!



నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

బుధవారం 11-02-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 269 రూ॥ 6.00



## న్యాయవాదులకు ఆహ్వానం

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.

ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సప్ ద్వారా పంపించగలరు.

"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్,హైదరాబాద్

9908658888, 9989138678, 6281849354





## స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ ఎంపీలు లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు నోటీసులు అందజేశారు. అవిశ్వాసం నోటీసులపై 119 మంది ఎంపీలు సంతకాలు చేశారు. కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ ఎంపీలు సంతకాలు చేసిన వారిలో ఉన్నారు. అయితే ఇండియా కూటమిలోని కొన్ని పార్టీలు అవిశ్వాసం నోటీసులపై సంతకాలు చేసేందుకు ఒప్పుకోలేదు. ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చేందుకు టీఎంసీ నిరాకరించింది. సభలో తాము మాట్లాడేందుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. తాజా బడ్జెట్ సమావేశాల సందర్భంగా 8 మంది ప్రతిపక్ష పార్టీల ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. భారత్-చైనా ఉద్రిక్తతలకు సంబంధించి ఆర్మీ మాజీ చీఫ్ నరవణె అముద్రిత పుస్తకంలోని అంశాలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చర్చకు పట్టుబట్టిన నేపథ్యంలో ఎంపీలు నిరసనలకు దిగి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ నేపథ్యంలోనే స్పీకర్ తీరుపై ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానానికి పూనుకుంది. సాధారణంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆ ప్రకారం బ్జడెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బ్జడెట్ తొలి విడత సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13న ముగియనున్నాయి. రెండో విడత సమావేశాలు మార్చి 9న ప్రారంభమై ఏప్రిల్ 2వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

# వేములవాడ శివరాత్రి ఉత్సవాలకు సీఎంకు ఆహ్వానం





హైదరాబాద్, నేటిధాత్రి:


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి మహా శివరాత్రి జాతర మహోత్సవానికి ఆహ్వానించారు. మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు. కలసి ఆహ్వాన పత్రిక అందచేశారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 'కీసరగుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు-2026' ఆహ్వానం అందజేసారు. ఈ రెండు ప్రాంతాల్లో శివరాత్రి ఉత్సవాలు విశేషంగా జరుగుతాయి. అందువల్ల వీటికి హాజరు కావాలని మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ కోరారు.

# తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు

- 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసుల భద్రత
- మక్తల్ ఆరోవార్డు బీజేపీ అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక వాయిదా

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ రాష్ట్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే...నారాయణపేట్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఆరోవార్డు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ ఆత్మహత్యతో ఎన్నికను రద్దు చేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో తమకు కేటాయించిన బూతలకు చేరుకున్నారు. రాష్ట్రంలోని 116




మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరుగనున్నది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రక్రియ ప్రారంభంకానున్నది. సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఈ నెల 13న

04 లో



## పోలవరం ప్రాజెక్టుపై ఉన్న స్టాప్ వర్క్ ఆర్డర్

- శాశ్వతంగా ఎత్తివేసేలా నిర్ణయం తీసుకోవాలి
- సాగునీటి ప్రాజెక్టులు, అంతర్ రాష్ట్ర వివాదాలపై చర్చ
- కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా మంగళవారం

05 లో

## శైవాలయాల్లో పెరుగుతున్న రద్దీ

- శివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు
- మంత్రులు , అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి, నేటిధాత్రి:

శ్రీశైలం సహా వివిధ శివాలయాల్లో శివరాత్రి భక్తుల రద్దీ, వసతులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం


05 లో

## అమరావతికి చట్టబద్దతపై అమిత్‌షాతో చర్చ

### నిధుల విడుదల కోసం నిర్మలా సీతారమన్‌తో భేటీ

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాజధాని అమరావతికి చట్టబద్దత వ్యవహారంపై ఆయనతో చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే పార్లమెంట్‌లో బిల్లు పెట్టాబడ్జెట్



రెండో దశ సమావేశాల్లో బిల్లు

05 లో

# ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన

- మక్తల్ ఆరోవార్డు బీజేపీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య
- ఘటనకు కాంగ్రెస్ కారణమని మండిపడ్డ బిజెపి...
- పార్లమెంటులో ప్రస్తావించిన కిషన్ రెడ్డి, లక్ష్మణ్
- డిజిపి ఆఫీస్ ముట్టడికి బీజేపీ శ్రేణుల యత్నంతో ఉద్రిక్తత

హైదరాబాద్, నేటిధాత్రి:

ఎన్నికల ప్రచారం ప్రశాంతంగా ముగిసి..ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ ఆరోవార్డు నుంచి పోటీ చేస్తున్న ఎరుకలి మహాదేవప్ ఆత్మహత్య సంచలనం కలిగించింది. ఇందుకు నిరసనగా బిజెపి భగ్గుమంది. ప్రత్యర్థుల వేధింపుల వల్లనే మహదేవప్ప ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించింది. సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్భలంతో కాంగ్రెస్ కిడ్నాప్‌లకు, బెదరింపులకు పాల్పడిందని ఆరోపిస్తూ...నిరసనగా హైదరాబాద్ డీజీపీ కార్యాలయ

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- మూడు వేల అదనపు బలగాలతో ఎన్నికల బందోబస్తు
- పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్
- ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదంపై సమగ్ర దర్యాప్తు
- డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి




హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని చెప్పారు. ఇతర శాఖల నుంచి మూడు వేల అదనపు బలగాలను ఎన్నికల బందోబస్తు సిద్ధం చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు భయం లేకుండా స్వేచ్ఛగా

05 లో

## రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ ఆపడం సరికాదు



- వారికి బకాయిలు వెంటనే చెల్లించండి
- సీఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ

హైదరాబాద్, నేటిధాత్రి:

రిటైర్డ్ ఉద్యోగులకు తక్షణమే బకాయిలు చెల్లించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు

04 లో

## మృతి అత్యంత బాధాకరం

### మంత్రి బెదిరంపులే కారణమన్న రామచంద్ర రావు



హైదరాబాద్, నేటిధాత్రి:

మక్తల్‌లో భాజపా అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య ఘటన తీవ్రంగా కలచివేసిందని బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. ఇది అత్యంత భాధాకరమని.. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మహదేవప్ప

05 లో



## మహదేవప్ప మృతికి రేవంత్‌దే బాధ్యత

- ఎన్నికల సంఘం విచారణ జరపాలి
- రేవంత్ రెండేళ్లుగా ఏమీ చేయకుండా తనపై విమర్శలా
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి


న్యూఢిల్లీ, నేటిధాత్రి:

మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతికి సీఎం రేవంత్ బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

04 లో

## సిద్దిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం

- హరీష్, రేవంత్ మధ్య ఉన్న బంధం ఏమిటో
- మరోమారు విమర్శలు గుప్పించిన కవిత



హైదరాబాద్, నేటిధాత్రి:

కేవలం సిద్దిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం ఏమిటని, హరీష్ రావు, సిఎం రేవంత్ మధ్య ఉన్న బంధం ఏమిటో

04 లో

## ఇష్టారాజ్యంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతున్న ఏపీ

### ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నరు..? : హరీష్ రావు




హైదరాబాద్, నేటిధాత్రి :

కృష్ణా నదీ జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా తరలించుకుపోతున్నా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని చోద్యం చూస్తున్నాడని మాజీ మంత్రి, బీఆరెస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఇండెంట్లు, బోర్డు అనుమతులు లేకుండానే ఏపీ కృష్ణా నీళ్లను తరలిస్తోందని పేర్కొన్న హరీష్ రావు, తెలంగాణ ఇరిగేషన్ శాఖ కేఆర్ఎంబీకి రాసిన లేఖనే ఇందుకు నిదర్శనమన్నారు. ఆ లేఖ ప్రకారం ఏపీ ఇప్పటికే 664 టీఎంసీలు, అంటే దాదాపు 80 శాతం నీటిని వినియోగించుకున్నదని తెలిపారు.

**తాత్కాలిక ఒప్పందం ఉల్లంఘన**

జనవరి 28 నాటికే తాత్కాలిక ఒప్పందం 66:34 నిష్పత్తిని ఏపీ దాటిందని హరీష్ రావు చెప్పారు. ఇంకా రెండు రోజుల్లో ఏపీ వినియోగం మరింత పెరుగుతుందని కేఆరఎంబీకి తెలంగాణ ఈఎన్‌సీ లేఖ రాశారని తెలిపారు. వెంటనే బోర్డు మీటింగ్ పెట్టి ఏపీ నీటి దోపిడిని ఆపాలని లేఖలో స్పష్టంగా పేర్కొన్నారని చెప్పారు.

లేఖ రాసిన మూడు రోజులకే ఈఎన్‌సీ రిటైర్ కావడం, ఆ తర్వాత వారం రోజుల పాటు కీలక పోస్టును ఖాళీగా ఉంచడంపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. "లెక్కకు మించి నీళ్లు తీసుకుపోతుంటే ఈఎన్‌సీ పోస్టు ఖాళీగా ఎందుకు ఉంచారు? రాష్ట్ర ప్రయోజనాలు ఈ ప్రభుత్వానికి పట్టవా?" అని ప్రశ్నించారు.

**తెలంగాణ వాటా వినియోగం 20 శాతమే**

ఈ వాటర్ ఇయర్‌లో జనవరి 29, 2026 నాటికి ఏపీ 664 టీఎంసీలు వాడుకున్నదని, టెంపరరీ అగ్రిమెంట్ ప్రకారం 66 శాతమే

05 లో

## నేటికీ ఫోన్‌ట్యాపింగ్‌కు పాల్పడుతున్న బీఆర్ఎస్: పొంగులేటి




ఖమ్మం, నేటిధాత్రి:

భారత రాష్ట్ర సమితి నేతలు ఇంకా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడుతున్నారన్న అనుమానం వస్తోందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ఖమ్మం జిల్లా ఎదులాపురం పురపాలక ఎన్నికలపై అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడిన విషయాలు బయటకు లీక్ కావడంపై మంత్రి పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులతో మాట్లాడిన మాటలు ఎలా విన్నారో పూర్తి స్థాయిలో విచారణ చేయిస్తామని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. దీనితోనే ట్యాపింగ్‌లో వారు ఆరితేరారని గుర్తించవచ్చని అన్నారు.



# మహాశివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు: ఎమ్మెల్యే నాయిని..

- మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల..
- భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు..
- మున్సిపల్ కమిషనర్‌తో కలిసి ఏర్పాట్ల క్షేత్రస్థాయి పరిశీలన
- రుద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే..

హన్మకొండ, నేటిధాత్రి:
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని హనుమకొండలోని వేయి స్తంభాల ఆలయంలో నిర్వహించనున్న వేడుకలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 14 నుంచి 18 వరకు జరిగే ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.
మంగళవారం నాడు జిల్లా జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్, పోలీస్ మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆలయ పరిసరాలను సందర్శించి, భక్తులకు అందించే సౌకర్యాలు, పారిశుధ్యం, ట్రాఫిక్ నిర్వహణ, తాగునీటి వసతి, విద్యుత్ సరఫరా తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్యూ లైన్ల ఏర్పాటు, పార్కింగ్ ప్రాంతాలు, భక్తుల రాకపోకల మార్గాలు వంటి విషయాలపై సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని దర్శించుకుని వేదమంత్రాల సాక్షిగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు సమర్పించారు.
తదనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, వేయి స్తంభాల దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సదుపాయం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి అత్యవసర సేవలను అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించినట్లు చెప్పారు.
దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలు కేటాయించామని, రవాణా మరియు పోలీస్ శాఖల సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భక్తుల భద్రత కోసం పోలీస్ యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచుతుందని పేర్కొన్నారు. ఉత్సవాలను విజయవంతం చేయడంలో భక్తులందరూ అధికారులకు సహకరించి, ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకోవాలని ఎమ్మెల్యే కోరారు.
ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్, సతీష్, ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ, ఆలయ ఈఓ అనిల్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహదేవప్ప మృతికి రేవంత్‌దే బాధ్యత



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతికి సీఎం రేవంత్ బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల సంఘం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి కోరారు. అతను అర్థాంతరంగా ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడన్న దానిపై అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తలాతోకా లేకుండా రేవంత్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ రెండేళ్లుగా మాటలతో కాలయాపన చేశారని.. ఏం చేస్తారో చేతల్లో చూపించాలన్నారు. ఇచ్చిన మాటపై నిలబడే శక్తి లేకపోతే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకపోతే తన పేరును మార్చి పిలుస్తున్నారని ఫైర్ అయ్యారు. 'మీరు రేవంత్ ఖాన్ అని మార్చుకోండి.. మాకు అభ్యంతరం లేదు. కానీ.. మా తల్లి పెట్టిన పేరు మార్చడానికి మీరెవరు? మాపై వ్యక్తిగత విమర్శలు సరికాదు. మీకు దెయ్యాలు.. దేవతల్లా కనపడవచ్చు. మజ్లిస్‌తో మీరు కాపురం చేసినన్నాళ్లూ.. మేం నిప్పులు పోస్తాం' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో అన్ని స్థానాల్లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయలేదని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. తాను ఎవ్వరికీ దత్తపుత్రుడ్ని కాదని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి మధ్య ఏవైనా విభేదాలుంటే వారే తేల్చుకోవాలని, తనను మధ్యలో లాగడం ఎందుకని ప్రశ్నించారు. తన గురించి తప్పుగా మాట్లాడటం సరికాదన్నారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేయకుండా కిషన్ రెడ్డి పేరు మారుస్తానని అంటున్నారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేస్తే కేంద్ర ప్రభుత్వం అడ్డురాకుండా చూసే బాధ్యత తనదని స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీ.. ఒక్క రోజూ కేసీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడలేదని విమర్శించారు. తామెప్పుడూ బీఆర్ఎస్‌తో కలవలేదని తేల్చిచెప్పారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోటీ చేశాయని గుర్తుచేశారు. ఇప్పుడేమీ చేయలేక తనపై ఆడి పోసుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదా? కిషన్ రెడ్డిదా.? అనేది తెలంగాణ సమాజం ఆలోచించాలన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ ఆపడం సరికాదు



హైదరాబాద్, నేటిధాత్రి:
రిటైర్డ్ ఉద్యోగులకు తక్షణమే బకాయిలు చెల్లించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. 'సీఎం గారూ... మీకు మానవత్వం ఉందా?' అని ప్రశ్నించారు. విశ్రాంత ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకుండా మానసిక వేదనకు గురి చేయడం న్యాయమా అని ప్రశ్నించారు. రిటైర్డ్ అయ్యి రెండేళ్లయినా.. వారి బకాయిలను ఇంకా చెల్లించకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 61 మంది విశ్రాంత ఉద్యోగులు తనువు చాలించారని.. వారి చావులకు ఎవరు బాధ్యులని లేఖలో ప్రస్తావించారు. ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులను రాష్ట్ర సర్కార్ ప్రాధాన్యం లేని కేటగిరీలుగా భావిస్తోందా అని బండి సంజయ్ నిలదీశారు. ప్రభుత్వ తీరు తెలంగాణకు మాయని మచ్చ అని విమర్శించారు. జీవితం మలి సంధ్యలో ప్రశాంతమైన జీవితాన్ని గడపాల్సిన రిటైర్డ్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వమే మానసిక వేదనకు గురిచేస్తుండటం క్షమించరానిదన్నారు. ముక్కూమొహం తెలియని వృద్ధులు కష్టాల్లో ఉంటేనే చేతనైనంత సాయం చేయాలని భావించే గొప్ప మానవతా హృదయం ఉన్న తెలంగాణ సమాజం మనదని ఆయన చెప్పుకొచ్చారు. ఉద్యోగ విరమణ చేసిన వెంటనే వారికి బెనిఫిట్స్ అన్నింటినీ చెల్లించి సగౌరవంగా సన్మానించి పంపాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని కేంద్ర మంత్రి ఫైర్ అయ్యారు. దీనిని తక్షణమే అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకుని వారి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం దిగొచ్చే వరకు హైదరాబాద్ నడిబొడ్డున దీక్ష చేసేందుకు వెనకాడబోమని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# సిద్ధిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం



హైదరాబాద్, నేటిధాత్రి:
కేవలం సిద్ధిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం ఏమిటని, హరీష్ రావు, సిఎం రేవంత్ మధ్య ఉన్న బంధం ఏమిటో చెప్పాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మున్సిపల్ బూతుల వర్షం ఆగిపోవడం సంతోషంగా ఉందని కల్వకుంట్ల కవిత అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం చూశాక.. పార్టీ గుర్తులు లేకుండా ఎన్నికలు జరిగితే బాగుండేదని కవిత అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో మంచినీరు, పారిశుధ్యం లోపిస్తోందని, ఈ అంశాలపై ఎన్నికల ప్రచారంలో చర్చ జరగలేదని ఆమె వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు. కేవలం సిద్ధిపేట మున్సిపాలిటీకి మాత్రమే నిధులు మంజూరు అయ్యాయని.. హరీష్ రావు, ముఖ్యమంత్రికి మధ్య ఏముందో అర్థం చేసుకోవాలని కవిత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంపద సృష్టించకుండా.. ఆస్తులను అమ్ముతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే బడ్జెట్‌లో అన్ని వర్గాలకూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 50 శాతం మంది రైతులకు ఇంకా రుణమాఫీ చేయలేదని వెల్లడించారు. రుణమాఫీపై చర్చకు తాము సిద్ధమని.. సచివాలయాలనికి రమ్మంటారా.. ముఖ్యమంత్రి సొంత జిల్లాకు రమ్మంటారా అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా నిజాలు చెప్పాలన్నారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు జాగృతి తరపున వినతి పత్రం అందిస్తామని కవిత తెలిపారు. లేబర్ కోడ్‌కు వ్యతిరేకంగా 12వ తేదీన బంద్‌కు జాగృతి మద్దతు ఇస్తోందని వెల్లడించారు. ఈ క్రమంలోనే ఎంఐఎం పార్టీ పొద్దు తిరుగుడు పువ్వులా.. ఎవరు అధికారంలో ఉంటే వారి వెంట ఉంటుందని సెటైర్లు వేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాయల తెలంగాణకు ఒవైసీ బ్రదర్స్ మద్దతు ఇచ్చారని, రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ మనిషి అన్న ఒవైసీ.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సపోర్ట్ చేశారని కవిత విమర్శించారు.

# శ్రీ కాశీవిశ్వేశ్వర దేవాలయ ధర్మకర్తగా సిలివేరు రాజు నియామకం







నేటిధాత్రి, కాశీబుగ్గ, వరంగల్:
వరంగల్ తూర్పు కాశీబుగ్గలోని ప్రసిద్ధ శ్రీ కాశీవిశ్వేశ్వర దేవాలయంలో రానున్న మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని నూతన ఆలయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఆలయ ధర్మకర్తగా సిలివేరు రాజును నియమించారు.
ఈ సందర్భంగా సిలివేరు రాజుకు భక్తులు, స్థానికులు, స్నేహితులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనతో పాటు మహాశివరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని సిలివేరు రాజు తెలిపారు. తనకు ఈ బాధ్యత అప్పగించినందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మేడంకు, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు సార్ కు, కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు గోపాల నవీన్ రాజ్ అన్నకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సిలివేరు రాజు నియామకంతో ఈ ఏడాది మహాశివరాత్రి కార్యక్రమాలు మరింత ఘనంగా, సమర్థవంతంగా నిర్వహించబడతాయని భక్తులు, సన్నిహితులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# శ్రీరామ్ నగర్ బి-బ్లాక్‌లో బరితెగింపు

## జి+3 పర్మిషన్‌తో 6 అంతస్తుల నిర్మాణం!

బి బ్లాక్ 454 | బి బ్లాక్ 400, 401 | బి బ్లాక్ 1047

- అక్రమాల్లో 'ఓ.. రెడ్డి' సరికొత్త రికార్డు..
- ప్రశ్నిస్తే ' నాకు తెలిసినవాళ్లు అంటూ బుకాయింపు!
- కార్పొరేటర్ పోటీ పేరుతో బిల్డర్ బరితెగింపు..
- తాను కాబోయే కార్పొరేటర్ ని అంటూ అధికారులకు బెదిరింపులు..
- తన అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటే ఖబడ్దార్..
- కార్పొరేటర్ అయితే తమ పరిస్థితి ఏంటి అని భయాందోళన చెందుతున్న స్థానికులు..





శేరిలింగంపల్లి, నేటిధాత్రి :
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్ కాలనీ బి-బ్లాక్ అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. నిబంధనలను తుంగలో తొక్కడమే కాకుండా, అధికారులను, సామాన్య ప్రజలను తప్పుదోవ పట్టించడంలో బిల్డర్లు సరికొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. ముఖ్యంగా బిల్డర్ ఓ...రెడ్డి చేస్తున్న అక్రమాలు ఇప్పుడు స్థానికంగా సంచలనం రేపుతున్నాయి.
అనుమతి మూడు.. నిర్మాణం ఆరు !
నిబంధనల ప్రకారం సదరు బిల్డర్ +o3 (గ్రౌండ్ ప్లస్ మూడు అంతస్తులు) శ్రీరామ్ నగర్ కాలనీ బి బ్లాక్ ప్లాట్ నెంబర్స్ బి బ్లాక్ 454
బి బ్లాక్ 400 , 401
బి బ్లాక్ 1047 మాత్రమే అనుమతి తీసుకున్నట్లు సమాచారం. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే. అనుమతిని ఏమాత్రం లెక్కచేయకుండా ఇప్పటికే ఆరు, అంతస్తుల వరకు నిర్మాణాన్ని తీసుకెళ్లారు. ప్లాట్ నంబర్లు కూడా ప్రదర్శించకుండా, కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా ఆకాశమే హద్దుగా భవనాన్ని నిర్మిస్తున్నారు. అనుమతికి మించి అదనపు అంతస్తులు నిర్మించడం చట్టరీత్యా నేరమని తెలిసినా, అధికారుల అండదండలతోనే ఈ సాహసం చేస్తున్నారని స్పష్టమవుతోంది

### 'నాకు తెలిసినవాళ్లు ' అంటూ బుకాయింపు..

ఈ అక్రమ కట్టడాలపై ఎవరైనా నోరు విప్పినా లేదా అధికారులకు సమాచారం ఇచ్చినా.. బిల్డర్ తనదైన శైలిలో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆ భవన యజమానులు లేదా పైస్థాయి అధికారులు "మాకు చుట్టాలే.. దూరపు బంధువులే" అని నమ్మిస్తూ కాలయాపన చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బంధుత్వాల పేరు చెప్పి అక్రమాలను సక్రమం చేసుకునే ప్రయత్నం చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "చట్టం ఎవరికైనా ఒక్కటే.. బంధువులైతే అక్రమంగా ఏడు అంతస్తులు కట్టుకోవచ్చా?" అని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు.

### మున్సిపల్ అధికారుల వైఫల్యం..


కళ్లముందే జి +3 పర్మిషన్‌తో 6 అంతస్తులు లేస్తున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అసలు కారణం 'ముడుపులే'నని ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు బిల్డర్లతో కుమ్మక్కై నోటీసులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, దీనివల్ల భవిష్యత్తులో ఈ భవనాలు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని చెప్పారు. ఇతర శాఖల నుంచి మూడు వేల అదనపు బలగాలను ఎన్నికల బందోబస్తు సిద్ధం చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నేపథ్యంలో 1,183 లైసెన్స్‌డ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాం. 4,318 మందిని బైండోవర్ చేశాం. 398 నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ చేశాం. 4 రాష్ట్రాల సరిహద్దుల్లో 20 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 55 చెక్‌పోస్టులు ఉన్నాయి. 181 ఫ్లయింగ్ స్క్వాడ్స్ సిద్ధం చేశాం. ఇప్పటివరకు రూ. 3.09 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి 142 కేసులు నమోదు చేశామని అన్నారు. మక్తల్‌లో భాజపా అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం. మహదేవప్ప ఆత్మహత్య లేఖ రాయలేదని తెలిసింది. అయితే విచారణలో వివరాలు తెలుస్తాయని అన్నారు. హైదరాబాద్ ఎఫ్ఎస్ఎల్ ప్రమాదం ఎలా జరిగిందనేది విచారణ చేస్తున్నాం. ఏసీబీ కేసు 2015లో ఉన్న ఆధారాలు కోర్టుకు ఇచ్చాం. ఫోన్ ట్యాపింగ్ కేసులో కూడా అన్నీ పరిశీలించి నివేదికలు ఇచ్చాం. సాంకేతిక నిపుణులతో డేటాను రిట్రీవ్ చేస్తున్నాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనంగా మారింది. ఈ ప్రమాదంలో కీలకమైన కేసులకు సంబంధించిన ఆధారాలు కాలిపోయాయనే అనుమానాల నేపథ్యంలో, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి స్పందించారు. ప్రమాదానికి గల కారణాలు, జరిగిన నష్టం, కేసుల విచారణ ఏ దశలో ఉందనే విషయాలపై ఆయన స్పష్టతనిచ్చారు. ఈ అగ్నిప్రమాదంలో ఎఫ్ఎస్ఎల్ లోని సర్వర్ రూమ్‌లు పూర్తిగా కాలిపోయాయని డీజీపీ వెల్లడించారు. అత్యంత విచారకరమైన విషయం ఏమిటంటే, ఈ సర్వర్లకు ఎటువంటి బ్యాకప్ వ్యవస్థ అందుబాటులో లేదు. 'సర్వర్ రూమ్ పూర్తిగా దగ్ధమైంది. డేటా బ్యాకప్ లేకపోవడం వల్ల కొంత సమాచారం కోల్పోయే ప్రమాదం ఉంది. అయితే, ప్రస్తుతం సాంకేతిక నిపుణుల బృందం రంగంలోకి దిగి, కాలిపోయిన సర్వర్ల నుండి డేటాను తిరిగి వెలికితీసే ప్రయత్నాలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో సమగ్ర విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో కొన్ని కీలక కేసుల ఆధారాలు మాయమయ్యాయనే ప్రచారాన్ని డీజీపీ కొట్టిపారేశారు. ముఖ్యంగా 2015 నాటి ఏసీబీ కేసుల ఓటుకు నోటు వంటివి గురించి ప్రస్తావిస్తూ, ఆ కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలను తాము 2021లోనే కోర్టుకు సమర్పించామని స్పష్టం చేశారు. అందువల్ల ఇప్పుడు జరిగిన ప్రమాదానికి, ఆనాటి కేసుల ఆధారాలకు ఎటువంటి సంబంధం లేదని ఆయన క్లారిటీ ఇచ్చారు. అదేవిధంగా, రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై కూడా ఆయన స్పందించారు. ఈ కేసులో కావాల్సిన అన్ని అంశాలను ఇప్పటికే నిశితంగా పరిశీలించామని, దానికి సంబంధించిన నివేదికలను ఇప్పటికే సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందజేశామని తెలిపారు.

# తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు




- 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసుల భద్రత
- మక్తల్ ఆరోవార్డు బీజేపీ అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక వాయిదా

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే...నారాయణపేట్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఆరోవార్డు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ ఆత్మహత్యతో ఎన్నికను రద్దు చేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో తమకు కేటాయించిన బూతలకు చేరుకున్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరుగనున్నది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ పక్రియ ప్రారంభంకానున్నది. సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపుతో ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఆ రోజే నగర, పట్టణ ప్రజానీకం ఎవరి వైపు మొగ్గు చూపిందనే ఉతంఠకు తెరపడనున్నది. జిల్లాలవారీగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు మంగళవారం తరలించారు. ఎన్నికల సిబ్బంది ఇప్పటికే తమకు కేటాయించిన కేంద్రాలకు వాహనాల్లో వెళ్లారు. ఎన్నికలు జరిగే పురపాలికల్లో పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు. బ్యాలెట్ బాక్సులు, పత్రాలను పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి రాష్ట్రంలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు తరలించారు. అక్కడి నుంచి మంగళవారం ప్రతి పోలింగ్ కేంద్రానికి తరలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అకడ సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. 11న జరుగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని ఇప్పటికే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోలింగ్ ప్రక్రియ కోసం సిబ్బంది నియామకం, వారికి అందించిన శిక్షణపై సమీక్షించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డిజిపి కూడా పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన

- మక్తల్ ఆరోవార్డు బీజేపీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య
- ఘటనకు కాంగ్రెస్ కారణమని మండిపడ్డ బిజెపి...
- పార్లమెంటులో ప్రస్తావించిన కిషన్ రెడ్డి, లక్ష్మణ్
- డిజిపి ఆఫీస్ ముట్టడికి బీజేపీ శ్రేణుల యత్నంతో ఉద్రిక్తత



హైదరాబాద్, నేటిధాత్రి:
ఎన్నికల ప్రచారం ప్రశాంతంగా ముగిసి..ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ ఆరోవార్డు నుంచి పోటీ చేస్తున్న ఎరుకలి మహాదేవప్ ఆత్మహత్య సంచలనం కలిగించింది. ఇందుకు నిరసనగా బిజెపి భగ్గుమంది. ప్రత్యర్థుల వేధింపుల వల్లనే మహదేవప్ప ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించింది. సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్భలంతో కాంగ్రెస్ కిడ్నాప్‌లకు, బెదరింపులకు పాల్పడిందని ఆరోపిస్తూ...నిరసనగా హైదరాబాద్ డీజీపీ కార్యాలయ ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ కార్యాలయం ముందు భారీగా పోలీసులు భారీగా మోహరించారు. ఇకపోతే లోక్‌సభలో కిషన్ రెడ్డి, రాజ్యసభలో డాక్టర్ లక్ష్మణ్ ఈ అంశాన్ని లేవనెత్తారు. సిఎం రేవంత్ రెడ్డి బెదరింపులకు పాల్పడుతున్నారని, ప్రత్యర్థులు భయంతో వణికేలా చేస్తున్నారని రాజ్యసభలో లక్ష్మణ్ ఆరోపించారు. రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని లోక్‌సభలో కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇక హైదరాబాద్‌లో డిజిపి ఆఫీస్ ముందు బిజెపి ఆందోళనకు దిగింది. మహదేవప్ప మృతితో బిజెపి శ్రేణులు భారీగా తరలివచ్చి డీజీపీ ఆఫీసు దగ్గర ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ డీజీపీ ఆఫీసు ముట్టడికి యత్నించింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ ఆఫీసు దగ్గరకు బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. డీజీపీ కార్యాలయంలోకి చొచ్చుకుని వెళ్లేందుకు యత్నించారు. బారికేడ్లు దూకేందుకు యత్నించారు.దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పలువురు బీజేపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకుని వాహనాల్లో తరలించారు. పలవురిని అరెస్ట్ చేశారు. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరగనుండగా.. మక్తల్ మున్సిపాలిటీలో 6 వార్డ్ బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహాదేవప్ప ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.. మహదేవప్ప మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రత్యర్థుల వేధింపులతోనే మహదేవప్ప ఆత్మహత్య చేసుకున్నాడని అతడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందని డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు.

# మహదేవప్ప మృతి అత్యంత బాధాకరం

- మంత్రి బెదిరంపులే కారణమన్న రామచంద్ర రావు




హైదరాబాద్, నేటిధాత్రి:
మక్తల్‌లో భాజపా అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య ఘటన తీవ్రంగా కలచివేసిందని బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. ఇది అత్యంత భాధాకరమని.. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మహదేవప్ప ఆత్మహత్యకు కాంగ్రెస్ అహంకారపూరిత రాజకీయాలు, మాఫియా బెదిరింపులే కారణంగా తెలుస్తోందన్నారు. స్థానిక మంత్రి శ్రీహరి, ఆయన అనుచరుల వేధింపులు తట్టుకోలేకే భాజపా అభ్యర్థి బలవన్మరణానికి పాల్పడినట్లు
ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. అధికార మత్తులో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోంది. అహంకారపూరిత రాజకీయ నాయకుడి వేధింపులకు నిండు ప్రాణం బలైంది. ఈ ఘటనకు కారణమైన మంత్రి శ్రీహరిని తక్షణమే అరెస్ట్ చేయాలి. ఆయన్ను మంత్రివర్గం నుంచి తొలగించాలి. ఈ ఘటనపై ప్రభుత్వం నిష్పక్షపాత విచారణ జరపాలి. లేనిపక్షంలో భాజపా కార్యకర్తల ఆగ్రహ జ్వాలలకు గురికాక తప్పదు. దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదు. మహదేవప్ప కుటుంబానికి న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం చేస్తుంది' అని రామచందర్‌రావు అన్నారు.

# అమరావతికి చట్టబద్ధతపై అమిత్‌షాతో చర్చ

## నిధుల విడుదల కోసం నిర్మలా సీతారమన్‌తో భేటీ

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత వ్యవహారంపై ఆయనతో చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే పార్లమెంట్‌లో బిల్లు పెట్టాబడ్జెబ్జెడెట్ రెండో దశ సమావేశాల్లో బిల్లు పెట్టాలని అమిత్‌షాను సీఎం కోరినట్లు సమాచారం. దీంతో పాటు రాష్ట్రానికి చెందిన మరికొన్ని అంశాలపైనా కేంద్ర హోంమంత్రితో సీఎం చంద్రబాబు చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, వివిధ ప్రాజెక్టులకు అనుమతులు తదితర అంశాలపై ఆమెతో చర్చించారు. సీఎం వెంట రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు





రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు.



# పోలవరం ప్రాజెక్టుపై ఉన్న స్టాప్ వర్క్ ఆర్డర్

- శాశ్వతంగా ఎత్తివేసేలా నిర్ణయం తీసుకోవాలి
- సాగునీటి ప్రాజెక్టులు, అంతర్ రాష్ట్ర వివాదాలపై చర్చ
- కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ





న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం సమావేశమయ్యారు. ఏపీలోని వివిధ సాగునీటి ప్రాజెక్టుల అనుమతులు, ఆర్థిక సాయం, అంతర్రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల భవిష్యత్, తాగునీటి భద్రతకు ఇవి ఎంతో ముఖ్యమని సీఎం వివరించారు. వివిధ ప్రాజెక్టులకు కేంద్ర సాయంపై పెండింగ్‌లో ఉన్న అంశాలతో పాటు, అంతర్రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారంపైనా ముఖ్యమంత్రి సవివరంగా చర్చించారు. సీఎం చంద్రబాబు ఈ భేటీలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్య అంశాలను ప్రస్తావించారు. పోలవరం ప్రాజెక్టుపై ఉన్న స్టాప్ వర్క్ ఆర్డర్‌ను శాశ్వతంగా ఎత్తివేసేలా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ ఆర్డర్ వల్ల ప్రాజెక్టు అమలులో తీవ్ర అవరోధాలు ఏర్పడుతున్నాయని వివరించారు. పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువల సామర్థ్యం పెంపు వల్ల పెరిగిన వ్యయాన్ని రీయింబర్స్‌మెంట్ చేయాలన్నారు. అలాగే ఫేజ్-ఎవి పనులకు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఫేజ్-ఎవిలో భూసేకరణ, పునరావాసం, రక్షణ కట్టలు వంటి పనులు చేపట్టాల్సి ఉందని, దీనికి అదనంగా సుమారు రూ. 32,000 కోట్ల నిధులు అవసరమని ముఖ్యమంత్రి తెలిపారు.
గోదావరి వరద జలాలను వర్షాభావ ప్రాంతాలకు తరలించే లక్ష్యంతో ప్రతిపాదిత పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపైనా చర్చ జరిగింది. తాగు, సాగునీరు, పరిశ్రమల అవసరాలు తీర్చే కీలక ప్రాజెక్టుగా చెప్పుకొచ్చారు సీఎం. జాతీయ నదుల అనుసంధాన విధానంలో భాగంగా దీనికి అనుమతులు మంజూరు చేసి సాంకేతిక, ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్-ఒడిశా మధ్య వంశధార నీటి వివాదం పరిష్కారించాలని కోరారు. వంశధార నీటి వివాద ట్రిబ్యునల్ (వీడబ్ల్యుడీటీ) తుది నివేదికను వెంటనే గెజిట్‌లో ప్రచురించాలని, దీని ఆధారంగా నేరడి బ్యారేజ్ నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని ముఖ్యమంత్రి విన్నవించారు. గోదావరి జలాల పంపకంపై ఆంధ్రప్రదేశ్-తెలంగాణ మధ్య కొనసాగుతున్న వివాదంపై కూడా చర్చించారు. ఈ వివాదం పరిష్కారం కోసం గోదావరి నీటి వివాదాల ట్రిబ్యునల్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు సీఎం. ఎగువ కృష్ణాపై కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపునకు చేపట్టిన చర్యలపై సీఎం తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే దిగువ ప్రవాహ జలాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ ఎంపీలు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# శైవాలయాల్లో పెరుగుతున్న రద్దీ

- శివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు
- మంత్రులు ,అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు



అమరావతి, నేటిధాత్రి:
శ్రీశైలం సహా వివిధ శివాలయాల్లో శివరాత్రి భక్తుల రద్దీ, వసతులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ, సౌకర్యాలపై మంత్రులు, ప్రధాన కార్యదర్శి, డీజీపీలతో పాటు ఇతర అధికారులతో ఢిల్లీ నుంచి సీఎం సమీక్షించారు. శివరాత్రి నాటికి ఆలయంలో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశమున్న నేపథ్యంలో పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, హోం మంత్రి అనిత.. ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాట్లు, వసతులపై అధికారులతో పర్యవేక్షించాలని సీఎం సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అలాగే, దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు త్వరితగతిన దర్శనం పూర్తయ్యేలా.. సరైన వసతి లభించేలా కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు. దీక్షలు, మాలధారణలతో ఎంతో కష్టపడి ఆలయానికి చేరుకునే భక్తులకు ఇబ్బంది కలిగేలా, అగౌరవ పరిచేలా ఎవరూ వ్యవహరించకూడదని స్పష్టం చేశారు. రోజుకూ దేవాలయాల్లో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు. శివరాత్రి పర్వదినం వంటి సందర్భాల్లో అన్ని విభాగాలు పూర్తి సమన్వయంతో పనిచేసేలా ఇప్పటి నుంచే పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

# ఇష్టారాజ్యంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతున్న ఏపీ

## ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నరు..? : హరీష్ రావు



హైదరాబాద్, నేటిధాత్రి :
కృష్ణా నదీ జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా తరలించుకుపోతున్నా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని చోద్యం చూస్తున్నాడని మాజీ మంత్రి, బీఆరెస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
ఇండ్లెంట్లు, బోర్డు అనుమతులు లేకుండానే ఏపీ కృష్ణా నీళ్లను తరలిస్తోందని పేర్కొన్న హరీష్ రావు, తెలంగాణ ఇరిగేషన్ శాఖ కేఆరఎంబీకి రాసిన లేఖనే ఇందుకు నిదర్శనమన్నారు. ఆ లేఖ ప్రకారం ఏపీ ఇప్పటికే 664 టీఎంసీలు, అంటే దాదాపు 80 శాతం నీటిని వినియోగించుకున్నదని తెలిపారు.

### తాత్కాలిక ఒప్పందం ఉల్లంఘన

జనవరి 28 నాటికే తాత్కాలిక ఒప్పందం 66:34 నిష్పత్తిని ఏపీ దాటిందని హరీష్‌రావు చెప్పారు. ఇంకా రెండు రోజుల్లో ఏపీ వినియోగం మరింత పెరుగుతుందని కేఆరఎంబీకి తెలంగాణ ఈఎన్‌సీ లేఖ రాశారని తెలిపారు. వెంటనే బోర్డు మీటింగ్ పెట్టి ఏపీ నీటి దోపిడిని ఆపాలని లేఖలో స్పష్టంగా పేర్కొన్నారని చెప్పారు.
లేఖ రాసిన మూడు రోజులకే ఈఎన్‌సీ రిటైర్ కావడం, ఆ తర్వాత వారం రోజుల పాటు కీలక పోస్టును ఖాళీగా ఉంచడంపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. "లెక్కకు మించి నీళ్లు తీసుకుపోతుంటే ఈఎన్‌సీ పోస్టు ఖాళీగా ఎందుకు ఉంచారు? రాష్ట్ర ప్రయోజనాలు ఈ ప్రభుత్వానికి పట్టవా?" అని ప్రశ్నించారు.



### తెలంగాణ వాటా వినియోగం 20 శాతమే

ఈ వాటర్ ఇయర్‌లో జనవరి 29, 2026 నాటికి ఏపీ 664 టీఎంసీలు వాడుకున్నదని, టెంపరరీ అగ్రిమెంట్ ప్రకారం 66 శాతమే వాడాల్సిన ఏపీ 80 శాతం నీటిని వినియోగించిందని హరీష్ రావు తెలిపారు. తెలంగాణకు 174 టీఎంసీలు వినియోగించుకునే హక్కు ఉన్నా కేవలం 20 శాతం మాత్రమే వాడుకున్నామని విమర్శించారు.
ఇప్పటికీ రోజుకు 1.5 టీఎంసీల నీటిని ఏపీ తరలిస్తోందని, వేసవి సమీపిస్తున్న తరుణంలో తెలంగాణలో తాగునీరు, సాగునీరు, పారిశ్రామిక అవసరాలు ఎలా తీరుతాయని ప్రశ్నించారు. "సర్కారు నడుపుతున్నారా..? సర్కస్ నడుపుతున్నారా..?" అంటూ ఆయన ధ్వజమెత్తారు.

### చంద్రబాబుకు గురుదక్షిణ

కృష్ణా జలాల వినియోగంలో బీఆరెస్ పాలనతో పోల్చితే కాంగ్రెస్ హయాంలో ఎవర్ లోయెస్ట్ వినియోగం జరిగిందని హరీష్ రావు పేర్కొన్నారు. వరుసగా రెండేళ్లుగా అతి తక్కువ నీటిని వినియోగించి సీఎం రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లిస్తున్నారని ఆరోపించారు.
"హక్కులు కాపాడాల్సిన ముఖ్యమంత్రే ఈ రాష్ట్రానికి శాపంగా మారాడు" అని వ్యాఖ్యానించారు.
కేఆర్ఎంబీ, కేంద్ర మంత్రుల మౌనం
ఏపీ 664 టీఎంసీలు తీసుకుపోయిందని తెలంగాణ ఈఎన్‌సీ చెబుతుంటే, కేఆరఎంబీ మాత్రం 555 టీఎంసీలేనని పేర్కొనడంపై సీఎం ఎందుకు ప్రశ్నించడంలేదని హరీష్ రావు నిలదీశారు. కేఆరఎంబీ కేంద్రం ఆధీనంలో ఉందని, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ నీటి అన్యాయం మీద ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

### బీఆరెస్ పోరాట హెచ్చరిక

రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటే బీఆరెస్ చూస్తూ ఊరుకోదని హరీష్ రావు స్పష్టం చేశారు. త్వరలో కేఆరఎంబీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, కేంద్ర మంత్రులను కలుస్తామని, పార్లమెంట్‌లో ఈ అంశాన్ని గట్టిగా లేవనెత్తుతామని హెచ్చరించారు. రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆరెస్ పోరాటం కొనసాగుతుందని ఆయన తేల్చిచెప్పారు.

# ఎన్నికలంటేే....డబ్బునోళ్ల దందా !



డెస్క్, నేటిధాత్రి:
ఎన్నికల్లో ప్రలోభాల పర్వంతో తెలంగాణ పల్లెల నుంచి పట్టణాల దాకా మత్తులో జోగుతున్నాయి. మొన్నటి కి మొన్న పంచాయితీ పోరు ముగిసింది. ఇప్పుడు పట్టణపోరు జరుగుతోంది. డబ్బున్న అభ్యర్థులదే హవా. డబ్బులు లేని అభ్యర్థులను ప్రజలు చూసీచూడనట్లుగా ఉంటున్నారు. అతను ఎందుకు ఖర్చు పెడుతున్నాడో అర్థం చేసుకోవడం లేదు. ఎందుకు ప్రలోభ పెడుతున్నాడో గ్రహించడం లేదు. ఇప్పుడు పెట్టిన డబ్బు రేపు ప్రతి చిన్న పనికీ ముక్కుపిండి వసూలు చేస్తాడని గుర్తించడం లేదు. ఎన్నికలు వచ్చాయంటే రాజకీయ నాయకులకన్నా ప్రజలకు ఎక్కువ సంతోషంగా ఉంది. పండగ చేసుకుంటున్నారు. ఇంట్లో వంటావార్పులు అంతంత మాత్రమే. రోజుకు ఎవరో ఒకరు రావడం సాయంత్రానికి దావత్ ఇవ్వడం పరిపాటిగా మారింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గత వారం రోజులుగా ఇదే తంతు సాగింది. చివరకు బుధవారం ఎన్నికలు ఉండగా సాయంత్రం కూడా దావత్‌లకు టైమ్ కేటాయించారు. తాగుడు అలవాటు ఉన్నవారికి తాగినంత...తిండి అలవాటున్న వారికి తిన్నంత అన్న లెక్కన సాగడం ప్రజాస్వామ్య పరిహాసాని కి ఎన్నికలు పరాకాష్టగా నిలుస్తున్నాయి. సోమవారం సాయంత్రం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. ప్రలోభాలకు తెర లేచింది. మద్యం, మాంసంతో పాటు ఇతరత్రా కానుకల పంపిణీ ప్రారంభమైంది. పది రోజుల పాటు హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. ఆ వెంటనే కొందరు అభ్యర్థులు ఓటర్లపై తాయిలాలు వెదజల్లడం ప్రారంభించారు. కొన్నిచోట్ల ఓ పార్టీ నేతలు ఇంటింటికీ చికెన్ పొట్లాలు పంపించారు. మరో అభ్యర్థి తన వార్డు పరిధిలోని ఓటర్లకు హారతి ప్లేటెం పంపిణీ చేసారు. నామినేషన్ల పర్వం ముగిసిన వెంటనే ప్రధాన పార్టీలు రంగంలోకి దిగాయి. దాదాపు పది రోజుల పాటు ప్రచారంతో హోరెత్తించాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. పట్టణాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు. వందల మందిని వెంటేసుకుని గల్లీగల్లీ చుట్టేశారు. పార్టీల నేతలు వార్డుల వారీగా బాధ్యతలు పంచుకుని ఇంటింటికీ తిరిగారు. ప్రచార పర్వం ముగియడంతో అన్ని పార్టీల నేతలు ప్రలోభాలకు తెర లేపారు. ఉదయమే పోలింగ్‌కు సమయం దగ్గర పడడంతో విచ్చలవిడిగా తాయిలాలు వెదజల్లాయి. చికెన్ వద్దు అన్నవారికి అరకిలో మటన్‌ను పంపించారు. గత రెండ్రోజులుగా మద్యం సీసాలు, కూల్‌డ్రింక్‌లు సరఫరా చేశారు. వీటికి అదనంగా రాత్రిపూట డబ్బుల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు ప్రజలు చెవులు కొరుక్కున్నారు. ఒక్కో ఓటుకు రూ. 1500 నుంచి రూ. 3 వేలు ఇచ్చినట్లు సమాచారం. కొన్ని పట్టణాల్లో ఖరీదు కూడా పెంచారు. డివిజన్లు, వార్డుల్లో మద్యం ఏరులై పారుతుండగా, మరోపక్క డబ్బుల పంపకాలు జోరందుకున్నాయి. ఇక, ప్రత్యర్థి ఎంత పంచుతున్నాడు.. అని అంచనా వేస్తూ అంతకుమించి ఓటర్లను ఇవ్వటానికి ఎత్తులు వేయడంలో అభ్యర్థులు తలమునకలయ్యారు. ఇలా యథేచ్ఛగా పంపకాలు జరుగుతున్నప్పటికీ అధికారుల దృష్టిలో మాత్రం పడలేదు. అయితే పరస్పరం ఆయా పార్టీల వారు మాత్ర ఆరోపణలు చేసుకున్నారు. ఫలానా పార్టీవారు డబ్బులు పంచుతున్నారంటూ నిందలు వేసారు. స్థానిక నేతల అండతో విచ్చలవిడిగా మద్యం, డబ్బులను పంపిణీ చేస్తుంటే, పోలీసులు వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఇదంతా ఒక ఎత్తయితే...ప్రత్యర్థి పార్టీల్లో నాయకులకు డబ్బు, మద్యం ఎరగా వేసి ఎన్నికల్లో గెలుపుకోసం మార్గాలు తయారు చేసుకుంటున్నారు. కోవర్టులను ఏర్పాట్లు చేసుకుని వారి ఎత్తులను చిత్తు చేయడానికి అభ్యర్థులు డబ్బులు ఆశ చూపుతు న్నారని సమాచారం. ప్రత్యర్థి అభ్యర్థితో ఉండే ముఖ్యమైన నాయకులు పార్టీ మారకున్నా సమాచారం చేరవేసి వారి ఓటమికి కృషి చేసే వారికి రూ. 50000 నుంచి రూ.లక్ష వరకు ముట్ట చెబుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఓటర్లనే కాకుండా ప్రత్యర్థి పార్టీల నాయకులను కూడా ప్రలోభాలకు గురి చేసి పార్టీలు మారడానికి వ్యూహాలు రచిస్తున్నారని తెలిసింది. మొత్తంగా మునిసిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగించారు. వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గెలుపు టెన్షన్‌తో పాటు చైర్మన్ సీటు దక్కుతుందా అనే ఉత్కంఠలో ఉన్నారు. ప్రధాన పార్టీలు చైర్మన్ అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికల ప్రచారంలోకి దిగాయి. ఈ నేపథ్యంలో పురపాలికల్లో చైర్మన్ సీటుపై ఆశతో ఆశావహులు భారీగా ఖర్చు పెట్టారు. తన గెలుపుతో పాటు తన పార్టీకి చెందిన వార్డు సభ్యుల గెలుపుకు కూడా వారి భుజస్కంధాలపై వేసుకున్నారు. ఖర్చుకు వెనుకాడకుండా ఆశావహులు అన్నితామై వ్యవహరించారు. అయితే ఇన్నీ చేసిన చివరికి పార్టీకి మెజార్టీ సీట్లు వస్తాయా..? తానే పార్టీ అభ్యర్థిని అవుతానా అనే టెన్షన్‌లో ఆశావహులు ఉన్నారు. ఏదిఏమైనా ఎన్నికల ప్రచారం ముగిసింది. ఎత్తులు, పైఎత్తులు పూర్తయ్యాయి. ప్రజలు ఎవరిని ఆదరిస్తారాఓ చూడాలి. గత సర్పంచ్ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని ఓటేయలేదని నిలదీసారు. తమ డబ్బులు వాపస్ ఇవ్వాలని నడిబజారులు పసుపుబయ్యింతో తిరిగారు. ఈ ఎన్నికల్లో అలాంటి విచిత్రాలు ఇంకా ఎన్ని చూడాల్సి వస్తుందో. ఓటర్ల మనసు ఎలా ఉం టుందో వేచి చూడాలి.

# బర్తిపూర్ ఉర్సు ఉత్సవాలు

- విద్యుత్తు దీపాలతో అలంకరణ
- నేటి రాత్రికి సర్కార్ గంధం



జహీరాబాద్ నేటి ధాత్రి: ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామంలోని ఊరిసే షరీఫ్ హజరత్ షానురే ఇమామ్ దర్గాలో ఉర్సు ఉత్సవాలను ఈ నెల 11, 12 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. బుధవారం రాత్రి గ్రామం నుంచి దర్గా వరకు సర్కారీ వారి గంధం ఊరేగింపును భాజా భాజంత్రీలు డప్పు చప్పుళ్ళ మధ్య నిర్వహించనున్నారు. గురువారం కావాలి, దీపారాధన కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో జరగనున్నాయి. రెండు రోజులపాటు దర్గాను దర్శించుకునే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వారు పేర్కొన్నారు.

# ఇప్పడు కెనడా వంతు వచ్చింది

## ఇరుదేశాల మధ్య వంతెనపై ట్రంప్ పేచీ

వాషింగ్టన్, నేటిధాత్రి:
కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. ఇప్పటివరకు అమెరికా నుంచి పొందిన అన్ని ప్రయోజనాలకు ప్రతిఫలంగా తిరిగి తమకు మూల్యం చెల్లించాలని.. లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ నుంచి పొందిన వాటికి పూర్తి పరిహారం చెల్లించేవరకు కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్ ను అమెరికాలోని మిచిగాన్‌తో కలిపే గోర్డీ హోవే అంతర్జాతీయ వంతెన ను బ్లాక్ చేస్తామని బెదిరించారు. 2014 లో అప్పటి అమెరికా అధ్యక్షుడు ఒబామా తెలివి తక్కువగా ఆలోచించి ఈ వంతెన నిర్మాణానికి కావల్సిన మినహాయింపులు ఇచ్చారని ట్రంప్ విమర్శించారు. వంతెన నిర్మాణానికి అయిన ఖర్చులో సగమైనా అమెరికాకు చెల్లించాలని, లేదా వంతెనపై ఇరుదేశాలకు సమాన యాజమాన్య హక్కులు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని కెనడాకు సూచించారు. వాణిజ్య ఒప్పందాల విషయంలో ఇరుదేశాల మధ్య ఇటీవల తలెత్తిన విభేదాల గురించి ట్రంప్ మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా తమ దేశం నుంచి పాల ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడానికి కెనడా వసూలు చేస్తున్న సుంకాలు ఆమోదయోగ్యమైన రీతిలో లేవని ట్రంప్ మండిపడ్డారు. అమెరికాను కాదని చైనాతో వ్యాపారం చేసేందుకు ఆ దేశం మొగ్గ చూపడాన్ని ఆయన తప్పుబట్టారు. దీనికి వారు మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. వంతెన ప్రాజెక్టుకు సంబంధించిన వెబ్‌సైట్ ప్రకారం.. డెట్రాయిట్ నదిపై ఏర్పాటుచేసిన గోర్డీ హోవే అంతర్జాతీయ వంతెనను కెనడియన్ ప్రభుత్వానికి చెందిన విండ్సర్-డెట్రాయిట్ బ్రిడ్జ్ అథారిటీ అనే సంస్థ నిర్మించింది. దీనికి అక్కడి ప్రభుత్వమే నిధులు సమకూర్చింది. ఈ ఏడాదిలో దీనిని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ హెచ్చరికలు చేయడం గమనార్హం. అయితే ట్రంప్ ప్రకటనపై కెనడా ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# ఉపాధి హామీ పనులను ప్రారంభించిన గణపురం గ్రామ సర్పంచ్



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలోని కుమ్మరి కుంటలో ఉపాధి హామీ పనులను గణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ రాధిక శ్రీనివాసులు ప్రారంభించారు. ఉపాధి హామీ పనులను సద్వినియోగించుకొని,వలసలను తగ్గించాలని ఉపాధి కూలీలకు గ్రామ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాసులు మాట్లాడుతూ కూలీలకు అన్ని వసతులు టెంట్ నీరు ప్రథమ చికిత్స మెటీరియల్ పని అడ్డాల్లో ఉండాలి అని సూచించారు. ఈ ఉపాధి హామీ ప్రారంభానికి గణపురం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఒరుగంటి కృష్ణ, 11వ వార్డు మెంబర్ పనుసాటి సౌమ్య శంకర్ లు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి కుమార్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ సర్వీసెస్ లో విద్యారత్న అవార్డు అందుకున్న మోరె శ్రీనివాస్



**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీసెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మోరె శ్రీనివాస్ ఫిబ్రవరి 8వ తేదీన రవీంద్రభారతిలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీసెస్ అవార్డుల్లో భాగంగా సమాజానికి అందిస్తున్న ఉత్తమ సేవలను గుర్తించి విద్యారత్న అవార్డు అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీసెస్ లో పేదలకు అండగా నిలుస్తూ, బడుగు బలహీన వర్గాలకు హక్కులపై అవగాహన కలిగిస్తూ, ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు, జిల్లా అధ్యక్షులుగా సమాజానికి ఉత్తమ సేవలందిస్తున్న మోరె శ్రీనివాస్ విద్యారత్న అవార్డు కు ఎంపిక చేసి అందజేయడం అభినందనీయమని, శుభాకాంక్షలు తెలియజేస్తూ తోటి ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు ఆనందం సంతోషిస్తున్నారు.

# ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలను చెల్లించాలి డీటీఎఫ్

**కొత్తగూడ, నేటిధాత్రి:**



ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలను చెల్లించాలని డిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నెల్లూట్ల భాస్కర్ అన్నారు. మండల కేంద్రం లోని ఎంపియుపిఎస్. పాఠశాలలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కొత్తగూడ మండల శాఖ సర్వసభ్య సమావేశం చాట్ల పొట్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మొదటగా ఈ సంవత్సర కాలంలో మండలంలో చేసిన పనులను వాసం ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి వారు నివేదికను ప్రవేశపెట్టినారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ వారు ప్రవేశపెట్టిన ప్రధాన కార్యదర్శి నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి టి ఎఫ్ మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను చెల్లించాలని, పిఆర్సి నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని ప్రభుత్వ విద్యారంగానికి 30 శాతం నిధులను రాబోయే బడ్జెట్లో కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి ఎన్నికల అధికారిగా విచ్చేసినటువంటి జిల్లా ఉపాధ్యక్షులు ఈసాల. లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ, జిల్లా, పరిషత్ మండల పరిషత్ పాఠశాలలో చదివే విద్యార్థులకు సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని అనుసరించి ఉదయం పూట అల్పాహారం సాయంకాలం స్నాక్స్ ను అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చాట్ల పొట్టయ్య జాటోత్. జుమ్మేలాల్ ప్రధాన కార్యదర్శిగా ఉపాధ్యక్షులుగా ఎన్ .కృష్ణమోహన్ ఈ. ప్రమీల ఏ. కోటేశ్వర్ కార్యదర్శులుగా డి .సుధాకర్ ఈ. ఎలేంద్ర, డి దశరథ్ కుమార్,ఎం.డి. పాషా మియా జిల్లా కౌన్సిలర్ గా ఎన్.భాస్కర్ డి .సరస్వతి ఎల్. రమేష్ వి. ప్రభాకర్ ఆడిట్ కమిటీ కన్వీనర్ గా యాప.బ్రహ్మయ్య సభ్యులుగా ఏం రాజ్ కుమార్ బి రమేష్ సభ్యులుగా ఎం సుమన్ బి సరియా ఓ రవి డి వెంకన్న లను ఎన్నుకున్నారు.

# తెలంగాణలో ప్రవేశించిన ధమ్మయాత్ర

**▸▸దారి పొడవునా భిక్షువులకు సహకరించాలని విజ్ఞప్తి**



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్, : కర్ణాటక రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం వరకు కొనసాగే 3 వ ధమ్మ (పాద) యాత్ర సోమవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర సరిహద్దు మాగ్గి గ్రామ శివారు కు చేరుకుంది. యాత్రలో పాల్గొన్న థాయిలాండ్, భారత దేశ బౌద్ధ భిక్షువులకు, బౌద్ధ ప్రచారకులు గగన్ మాలిక్ లకు, ఉపాసకులకు గ్రామ సర్పంచ్ అర్షద్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. సోమవారం రాత్రికి బౌద్ధ భిక్షువులు అక్కడే బస చేసేందుకు స్థానికులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గగన్ మాలిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గగన్ మాలిక్ మాట్లాడుతూ ప్రపంచ శాంతికి మార్గదర్శకాలు చూపిన తథాగత భగవాన్ గౌతమ బుద్ధుడు చూపిన మార్గాన్ని ప్రజలంతా ఆచరించి, దుఃఖమయ జీవితం నుండి విముక్తి పొందాలని కోరారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**▸▸జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల మాత శిశు ఆసుపత్రిని ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యాధికారులతో కలిసి సందర్శించి వార్డులు,ల్యాబ్, రిజిస్టర్లు,పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, గర్భిణులు,బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, గర్భిణీలు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించడంతో పాటు పోషక ఆహారం, మందులు అందించాలని తెలిపారు. గర్భిణులు, బాలింతలు,శిశువులకు సమయానుసారంగా అందించవలసిన టీకాలను తప్పనిసరిగా వేయాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు,ఇతర సదుపాయాలకు సంబంధించి ప్రతిపాదనలు అందించాలని, అవసరం మేర సమకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు,వైద్యులు, సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేశాం

**▸▸ప్రశాంతంగా అందరూ తమ ఓటు హక్కు నియమించుకోవాలి... ▸▸సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి**



**పటన్‌చెరువు, నేటిధాత్రి:** ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు ఏర్పాటు చేస్తున్నట్లు సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఇస్నాపూర్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొత్తం 314 మంది సిబ్బంది, ఇద్దరు డీసీపీ లు, ఇద్దరు ఏసీపీలు, 9 మంది సీఐలు, 24 మంది ఎస్ ఐలు, సిబ్బంది విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, రామచంద్రపురం ఏసిపి శ్రీనివాస్ కుమార్, పాటన్ చెరువు ఇన్స్పెక్టర్ వినాయక్ రెడ్డి , ఐఆ రాజు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# జూడోలో జిల్లా స్థాయిలో మెరిసిన బిట్స్ విద్యార్థులు



**పరకాల, నేటిధాత్రి:** సీఎం కప్ 2025-26 క్రీడలలో భాగంగా మంగళవారం హన్మకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడలలో జూడో క్రీడలో అండర్ జూనియర్ విభాగంలో పరకాల బిట్స్ పాఠశాల విద్యార్థులు తమ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి విజయాలు సాధించారు. ఈ జూడో క్రీడల్లో పి.అరుణ్ 9వ తరగతి బంగారు పథకం మరియు అకిరానందన్ 6వ తరగతి రజత పథకాలు గెలుచుకొని రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. పాఠశాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం ఎంతో ఆనందంగా ఉన్నదని,ఇలాగే రాష్ట్రస్థాయిలో కూడా తమ ప్రతిభను కనబరిచి విజయం సాధించాలని ప్రిన్సిపాల్ పిండి. యుగంధర్ తమ హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఇంకా ఇటువంటి ఎన్నో విజయాలను అందుకోవాలని తెలియజేస్తూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడైన శనిగరపు శ్రీకాంత్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పిండి యుగేందర్,పిఇటి శ్రీకాంత్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**గుండాల, నేటిధాత్రి:**





గుండాల వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ గుండాల మండల అధ్యక్షులుగా మానాల శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మానాల ఉపేందర్, కోశాధికారిగా తవిడిశెట్టి రాంబాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల మాజీ అధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాసవి క్లబ్ గ్రీన్ఫీల్డ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలతో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానాల నారాయణమూర్తి, మానాల వీరన్న, మానాల ప్రభాకర్, తవిడిశెట్టి నాగరాజు, గౌరిశెట్టి సత్యనారాయణ, గౌరిశెట్టి ప్రభాకర్,గౌరీశెట్టి శరత్, తాటి పల్లి సత్యం, శ్రీరంగం శ్రీనివాస్, ఐత శ్రీశైలం, అయితే నాగమల్లయ్య, అయితే పూజిత్, తాటికొండ వీరన్న, పాలడుగు భరత్. గోలి కిరణ్ తదితరులు పాల్గొన్నారు


# తుల్జాభవాని అమ్మవారిని దర్శించుకున్నాన్యాల్కల్ భక్తులు



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం, న్యాల్కల్ మండలం నుంచి శివమాల ధరించిన భక్తులు మహారాష్ట్రలోని తుల్జాభవాని అమ్మవారిని మంగళవారం దర్శించుకున్నారు. న్యాల్కల్ మండల పరిధిలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నుంచి బయలుదేరిన భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే అమ్మవారి ఆశీస్సులు తీసుకుని యాత్ర ప్రారంభించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని భక్తులు తెలిపారు. శివమాలలు ధరించిన భక్తులతో ఆలయ ప్రాంగణం భక్తిమయ వాతావరణంతో నిండిపోయింది.

# దేశవ్యాప్త సమ్మెను జయ ప్రదం చేయండి

**▸▸4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి... ▸▸కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ పిలుపునిచ్చారు. మంగళవారం భూపాలపల్లి ప్రాంతంలోని అన్ని గనుల వద్ద గేట్ మీటింగ్‌లు నిర్వహించి కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జేఏసీ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని,బొగ్గుతో పాటు ప్రభుత్వ రంగ సంస్థల్లో విదేశీ, స్వదేశీ పెట్టుబడులను రద్దు చేయాలన్నారు. తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించి, పర్మినెంట్ కార్మికులతోనే బొగ్గు ఉత్పత్తి చేపట్టాల ని తెలిపారు. ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించి డిపెండెంట్లకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. మారుపేర్లతో ఉద్యోగాలు ఇవ్వకుండా, పెండింగ్‌లో ఉన్న వారందరికీ తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని,విధులకు హాజరుకాని కార్మికులను డిస్మిస్ చేసే చర్యలను ఉపసంహరించుకోవాలని,పేర్క్‌పై విధిస్తున్న ఆదాయపన్నును రద్దు చేయాలన్నారు. కార్మికుల సొంత ఇల్లు కలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యయ పరిశీలకులు సందర్శన..



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల సింగరేణి క్లబ్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య, ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఆర్డీవో శ్రీనివాస్ లు సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహించనున్న మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి చేపట్టిన పంపిణీ ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన సన్నాహాలు, స్ట్రాంగ్ రూమ్ భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న ఎన్నికల సామగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలింగ్ సామగ్రి సకాలంలో, సురక్షితంగా సంబంధిత



పోలింగ్ కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించిన పరిశీలకులు, లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద చేపట్టిన భద్రతా చర్యలను పరిశీలించి, బ్యాలెట్ పేపర్లు మరియు బ్యాలెట్ బాక్సుల భద్రతకు సంబంధించి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల వ్యయ నియంత్రణ, నియమ నిబంధనలు కచ్చితమైన అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని పోలీస్ సిబ్బంది కి తెలిపారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ ఎన్నికల అధికారి,కమిషనర్ మారుతి ప్రసాద్, ఎన్నికల అధికారులు, మందమర్రి సిఐ రమేష్, ఆర్కేపి ఎస్ఐ శ్రీధర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమరానికి సిద్ధం



**▸▸ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలి.**

**▸▸నేడే పోలింగ్... ఉత్కంఠకు తెరపడనుంది**

**▸▸పోలింగ్ సెంటర్ల వద్ద 144 సెక్షన్**


**▸▸కేసముద్రం సీఐ సత్యనారాయణ**

**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల సమయం రానే వచ్చింది నేడు జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలకు ముస్తాబైన మున్సిపాలిటీలోని పలు పాఠశాలలు నూతనంగా ఏర్పడిన కేసముద్ర మున్సిపాలిటీలో తొలుత మున్సిపాలిటీ ఎన్నికలకు ప్రజలు ఉత్సాహం కనబరుస్తున్నారు. కేసముద్ర మున్సిపాలిటీలోని 16 వార్డులకు గాను స్టేషన్ హైస్కూల్లో ఆరువార్డుల6 సెంటర్లకు గాను 10 బూతులు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే విలేజ్ హై స్కూల్ లో3



సెంటర్లకు 8 బూతులు గ్రామపంచాయతీలో రెండు సెంటర్లకు, అమీనాపురం 4 , సబ్ స్టేషన్ 2,ఉప్పరపల్లి క్రాస్ రోడ్ ఎంపీపీ ఎస్ లో3, ధనసరి 4,సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. నేడు జరగబోయే ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో పోలింగ్ సెంటర్ల వద్ద 100 మీటర్స్ వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీస్ శాఖ తెలిపింది. పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఎన్నికల నిర్వహించే అధికారులు బ్యాలెట్ బాక్స్ లతో పోలింగ్ సెంటర్లకు చేరుకోవడం జరిగింది.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం



**మల్లాపూర్, నేటిధాత్రి:** మండలంలోని ఓబులాపూర్ ఎల్లమ్మ ఆలయం సమీపంలో మంగళవారం సాయంత్రం ఘోర ప్రమాదం తృటిలో తప్పింది. స్కూలు నుండి 36 మంది విద్యార్థులను తీసుకొని వెళ్తున్న శ్రీ విజయ సాయి సెంట్రల్ హై స్కూల్ కు చెందిన బస్, ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయే ప్రయత్నంలో అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొత్త ధాం రాజ్ పల్లి గ్రామానికి చెందిన హనీష్ (2వ తరగతి విద్యార్థి) కు గాయాలు అయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు బాలుడిని అంబులెన్స్ ద్వారా మెట్‌పల్లి లోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుడి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్‌లో మొత్తం 36 మంది విద్యార్థులు ఉన్నారని సమాచారం. పెను ప్రమాదం తప్పడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

# ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ నిర్వహణ

▶▶ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన...... ▶▶వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్ జిల్లాలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలను ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ నిర్వహణ జరిపించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం పరిశీలించారు. వర్ధన్నపేట ఎన్నికలకు సంబంధించి వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో, నర్సంపేట మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలు సజావుగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రి క్రమబద్ధంగా అందేలా చూడాలని ఆదేశించారు. ప్రతి బ్యాలెట్ బండిల్ పై సీల్, అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన



కౌంటర్లు, ఎన్నికల సామగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక సదుపాయాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా, ఎన్నికల సంఘం నిబంధనలను తూచ తప్పకుండా పాటిస్తూ, చెక్లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సామగ్రి అందిందా లేదా జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. సిబ్బంది నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులకు అప్పగించారు. అలాగే, పోలింగ్ సామగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను తరలించే సమయంలో సాయుధ పోలీసు బందోబస్తు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన సందర్భంలో వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ క్షేత్ర స్థాయిలో వర్ధన్నపేట, నర్సంపేట లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హరిత పోలింగ్, వ్యర్థాలను రియూజ్ చేస్తూ ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలకు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం జిల్లాలో జరగనున్న వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువైనది, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు విలువైన తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు. వరంగల్ జిల్లా పరిధిలో నర్సంపేటలో 60, వర్ధన్నపేటలో 20 మొత్తం 80 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్ధన్నపేటలో సుమారు 10 వేల మంది, నర్సంపేటలో సుమారు 40 వేల మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. పోలింగ్ శాతాన్ని పెంచే లక్ష్యంతో నర్సంపేటలో 2, వర్ధన్నపేటలో 2 ప్రత్యేక పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో ఒకటి గ్రీన్ పోలింగ్ బూత్ కాగా, మరొకటి మున్సిపాలిటీ పరిధిలోని సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్, శానిటేషన్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ విధానంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ బూత్ ఏర్పాటు. చేసినట్లు చెప్పారు. అదేవిధంగా ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ పోలింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. ఎన్నికల్లో విధులు నిర్వహించడానికి ఆర్వో, ఏఆర్ఓ, పిఓ, ఏపీఓల తో పాటు పోలీసు సిబ్బంది సుమారు 550 మంది సిబ్బందిని నియమించామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కెమెరాలు 80 వరకు ఏర్పాటు చేశామని, పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ పత్రాలను భద్రపరచడానికి ప్రత్యేక గదులు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం పర్యవేక్షించేందుకు వాహనాలను సిద్ధం చేశామని, పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించడానికి ఓటర్లు, అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీఓలు ఉమారాణి,సుమా,డిబిసిడిఓ పుష్పలత, మున్సిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్,భాస్కర్, తహసీల్దార్ విజయ్ సాగర్, రవిచంద్ర రెడ్డి,ఎంపిడిఓ వెంకట రమణ, సంబంధిత ఎన్నికల అధికారులు, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు



**నిజాంపేట, నేటిధాత్రి:** మండల పరిధిలోని కాసింపూర్ తాండ గ్రామంలో గ్రామ సర్పంచ్ లౌడ్య రామచందర్ నాయక్, గ్రామానికి ఆయన తన సొంత ఖర్చులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాలు ఉన్నట్లయితే దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ఎంతో తోడ్పడుతాయని అన్నారు గ్రామంలోని ప్రజలు కూడా గ్రామ అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు ధరావత్ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్,గ్రామస్తులు గణేష్, బాల్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయానికి సింగల్ ఫేస్ బుడ్డి ఏర్పాటు..



**నిజాంపేట, నేటిధాత్రి:** మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద కరెంటు సమస్య ఉందని విద్యుత్ ఏఈ గణేష్ దృష్టికి గౌడ సంఘ సభ్యులు తీసుకెళ్లడంతో వెంటనే ఆయన స్పందించి ఎల్లమ్మ ఆలయానికి 10 కేవి సింగల్ ఫేస్ బుడ్డిని కేటాయించారు. మంగళవారం నందిగామ లైన్మెన్ దేవుని రాజేష్ ఆధ్వర్యంలో సింగల్ ఫేస్ బుడ్డికి కరెంట్ సప్లై ను ప్రారంభించారు. ఆలయానికి నిరంతరం కరెంట్ సరఫరా ఉండేందుకు కృషి చేసిన విద్యుత్ ఏఈ గణేష్,కు గౌడ సంఘ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు బజార్ సిద్ధ గౌడ్, జీడి చిన్న అంజాగౌడ్,జీడి చంద్రకాంత్ గౌడ్, వీరగౌని శ్రీనివాస్ గౌడ్,నవీన్ గౌడ్, బజార్ రంజిత్ గౌడ్, ప్రణయ్ గౌడ్, ఉన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**జహీరాబాద్, నేటిధాత్రి:** సదాశివపేట కోహిర్ మున్సిపాలిటీలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులతో పాటు పోలింగ్ మెటీరియల్ పంపిణీ తీరును ఆమె అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెటీరియల్ పూర్తిగా సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్లు కూడా ఆమె వెంట ఉన్నారు.



## అభివృద్ధికి పట్టం కట్టండి



▶▶వార్డు అభివృద్దే నా లక్ష్యం-సునీత శ్రీనివాస్ గౌడ్

**పరకాల, నేటిధాత్రి:** మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పబ్బ సునీత శ్రీనివాస్ గౌడ్ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరీ,యాదవ సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్ స్మశాన వాటిక పాత నల్లాల బావి నుండి కొత్త పైపులైన్ నిర్మాణం చేపడతామని బతుకమ్మ ఆడే స్థలంలో సీసీ వర్క్ చేపిస్తామని,నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామని,అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## మౌలిక వసతుల కల్పనకే తొలి ప్రాధాన్యత



▶▶భారతి నగర్ డివిజన్ పరిధిలో ఒక కోటి 65 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభం... ▶▶బల్దియా డివిజన్లను అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దాం..

**పటన్‌చెరు, నేటిధాత్రి:** ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ భారతి నగర్, రామచంద్రపురం, పటాన్చెరు డివిజన్లను అభివృద్ధికి ప్రతీకలుగా తీర్చిదిద్దామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి. మ్యాక్ సొసైటీ కాలనీలలో ఒక కోటి 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, కాంపౌండ్ వాల్, కమ్యూనిటీ హాళ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు డివిజన్ల పరిధిలో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఇందుకు అనుగుణంగా ప్రణాళికల రూపొందిస్తూ నిధులు కేటాయించామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సొంత నిధులతో వివిధ కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మ్యాక్ సొసైటీ కాలనీలో బీటీ రోడ్డు రెన్యూవల్ కు సంబంధించి నిధులుమంజూరయ్యాయని.. డబుల్ రోడ్డు కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. మ్యాక్ సొసైటీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో సొంత నిధులతో బోరుతో పాటు బోరు వేయించడం జరిగిందని.. త్వరలోనే మోటారు బిగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, డిఈ వెంకటరమణ. సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, కుమార్ గౌడ్, పెద్ద రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ నిర్వహణ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లు

▶▶జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నేటిధాత్రి:** 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్



విజయ్ కుమార్,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో కమిషనర్ అన్వేష్ తో కలిసి ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం,ఓట్ల లెక్కింపు కేంద్రాలను సందర్శించి సామాగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో ఈ నెల 11వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,13వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ,స్వీకరణ కేంద్రం,ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం,ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో సామాగ్రి పంపిణీ,స్వీకరణ కేంద్రం,ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టి,సామాగ్రిని,సిబ్బందిని సురక్షితంగా కేటాయించిన ప్రకారం పోలింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగే విధంగా సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరిగిందని,ఈసారి ఎన్నికల నిర్వహణలో పోలీసు శాఖతో పాటు అటవీ,ఆబ్కారీ శాఖ సిబ్బంది సమన్వయం చేసుకొని ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

▶▶ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని

▶▶జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, నేటిధాత్రి:** పురపాలక ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, మున్సిపల్ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ మైదానంలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందితో మాట్లాడారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అక్కడి నుండి అంబేద్కర్ స్టేడియంలోని బ్యాలెట్ బాక్స్ లు నిల్వచేయడానికి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ ఓట్లు లెక్కింపు కొరకు ఏర్పాటు చేయనున్న సింగరేణి మినీ ఫంక్షన్ హాల్ ను పరిశీలించి కౌంటర్లు ఏ విధంగా ఏర్పాటు చేయాలన్న అంశంపై అధికారులకు సూచనలు చేశారు.. అనంతరం మీడియాతో మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ లో 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఓటర్లు నిర్భయంగా రాజ్యాంగం కల్పించిన తమ ఓటు హక్కును వినియోగించుకావాలని సూచించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 30 వార్డులు ఉండగా 86 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పిఓలు, ఏపీవోలు, ఓపివోలు కు ఎన్నికల నిబంధన ప్రకారం శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు..పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోనా తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ తరుణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సేవే లక్ష్యంగా 10 ఏళ్ల ప్రస్థానం

## కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డికి ఘన సన్మానం



**పటాన్‌చెరు, నేటిధాత్రి:** ప్రజా సేవే లక్ష్యంగా 10 ఏళ్ల ప్రస్థానం: కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని భారతి నగర్ డివిజన్ ప్రజలు అన్నారు మంగళవారం నాడు భారతి నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి కి ఘన సన్మానం -- 10 ఏళ్ల విజయవంతమైన సేవలకు భారతి నగర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, వివిధ సొసైటీ డైరెక్టర్లు, మహిళా విభాగం బీఆర్ఎస్ నాయకులు, మహిళా సొసైటీ సభ్యులు కలిసి భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. సింధు ఆదర్శ్ రెడ్డి వరుసగా రెండు పర్యాయాలు కార్పొరేటర్‌గా ఎన్నికై, 10 సంవత్సరాలు ప్రజాసేవలో విజయవంతంగా కొనసాగిన సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...యువ వయసులోనే రాజకీయ రంగంలో అడుగుపెట్టిన సింధు ఆదర్శ్ రెడ్డి మొదటి నుంచే ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు, ఆమె రాజకీయ ప్రయాణానికి, ఈ స్థాయిలో ప్రజల్లో స్థానం సంపాదించుకోవడానికి ప్రధాన బలం ఆమె భర్త -- పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి అని వారు పేర్కొన్నారు. ఆయన సహకారం, ప్రోత్సాహం, మార్గదర్శకత్వంతోనే సింధు ఆదర్శ్ రెడ్డి డివిజన్‌లో ప్రజలకు మరింత చేరువగా ఉండి, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లగలిగారని తెలిపారు. సింధు ఆదర్శ్ రెడ్డి జిహెచ్ఎంసీ నిధులతో పాటు వ్యక్తిగత నిధులను కూడా వినియోగించి డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యం, కమ్యూనిటీ హాల్ పనులు, కాలనీల సౌకర్యాల మెరుగుదల వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా పూర్తి చేయించారని అన్నారు. ప్రత్యేకంగా...సింధు ఆదర్శ్ రెడ్డి అవినీతి రహితంగా, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా మంచి పేరు తెచ్చుకున్నారని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ "ప్రజా సేవే లక్ష్యం" అనే విధంగా నిరంతరం పని చేస్తున్నారని కొనియాడారు. ఇలాంటి ప్రజాప్రతినిధులు ఉండటం డివిజన్‌కు గర్వకారణమని, రాబోయే రోజుల్లో కూడా మరింత అభివృద్ధి దిశగా ఆమె నాయకత్వం కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు, మహిళా విభాగం నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి



**వరంగల్, నేటిధాత్రి:** మడికొండ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల వసతి గృహం ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి కులగజ్జి తో 12 మంది విద్యార్థులను కిందపడేసి చితక బాధడంతో ఈరోజు విద్యార్థులందరూ కలిసి గేటు తోచుకొని వరంగల్ నుంచి హైదరాబాద్ వెళ్లే దారి మార్గం పై బైఠాయించి ప్రిన్సిపాల్ ని పూర్తిగా విధుల నుంచి తొలగించాలని విద్యార్థులు ఆవేదన తెలియజేసినారు. విద్యార్థులు సివిల్ డ్రెస్ వేసుకున్న కూడా వారిని అపార్థంగా మాట్లాడుతూ విద్యార్థుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించడం వల్ల తీవ్రమని ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రిన్సిపల్ వెంటనే వీధి నుంచి తొలగించాలని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. విద్యార్థులను నానారకాలుగా హింసిస్తూ గత కొద్ది రోజుల నుంచి విద్యార్థులపై మానసికంగా శారీరకంగా భౌతికంగా దాడి చేస్తున్న ఉమామహేశ్వరి. కాబట్టి విద్యార్థులకు అండగా స్వేరోస్ బృందం ఉండడం జరిగింది స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ాలా హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్, స్వేరోస్ రాష్ట్ర ఈసీ మెంబర్ మారేపల్లి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ బాధితులకు పరిహారం చెక్కు అందజేత

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మీదుగా చేపట్టిన జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన బాధితులకు పరిహారం అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య తో చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్యాతనపల్లి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన 19 మందికి చెందిన 1 కోటి 32 లక్షలు 70 వేల 382 రూపాయల చెక్కును వెంకటస్వామి,రజిత లకు అందించడం జరిగిందని తెలిపారు.

# శ్రీ కాశీవిశ్వేశ్వర దేవాలయ ధర్మకర్తగా సిలివేరు రాజు నియామకం




**కాశీబుగ్గ, నేటిధాత్రి:** వరంగల్ తూర్పు కాశీబుగ్గ లోని ప్రసిద్ధ శ్రీ కాశీవిశ్వేశర దేవాలయంలో రానున్న మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని నూతన ఆలయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఆలయ ధర్మకర్తగా సిలివేరు రాజును నియమించారు. ఈ సందర్భంగా సిలివేరు రాజుకు భక్తులు, స్థానికులు, స్నేహితులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనతో పాటు మహాశివరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని సిలివేరు రాజు తెలిపారు. తనకు ఈ బాధ్యత అప్పగించినందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మేడంకు, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు సార్ కు, కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు గోపాల నవీన్ రాజ్ అన్నకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సిలివేరు రాజు నియామకంతో ఈ ఏడాది మహాశివరాత్రి కార్యక్రమాలు మరింత ఘనంగా, సమర్థవంతంగా నిర్వహించబడతాయని భక్తులు, సన్నిహితులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# 7వ డివిజన్‌లో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



**ఎమ్మెల్యే నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి ఆహ్వానం..**

**హన్మకొండ, నేటిధాత్రి:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 7వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. బీజేపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. రానున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఎన్నికల్లో 7వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎల్పుల మల్లికార్జున్ (మల్లి), గోపగోని సాయి గౌడ్, వై శ్రీనివాస్, పుల్యాల వంశీ, కుందూరు ప్రశాంత్, ఉదయ్ గౌడ్, సర్వర్, తరుణ్, రాకేష్, భాను తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీకి అవకాశమిస్తే స్మార్ట్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

**డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్**



**పరకాల, నేటిధాత్రి:** మున్సిపాలిటీలో బీజేపీ చైర్మన్ పదవి చేపడితే అవినీతి లేకుండా పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని బీజేపీ పరకాల మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ హామీ ఇచ్చారు. పరకాల పట్టణంలో వ్యాపార అవకాశాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నిజాం పాలనకు వ్యతిరేకంగా,రెండు స్వాతంత్ర్య పోరాటాల్లో కీలక పాత్ర పోషించిన చరిత్ర గల పరకాల నేడు అభివృద్ధిలో వెనుకబడి ఉందని అన్నారు.మున్సిపల్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డబ్బున్న వారికే టికెట్లు ఇచ్చి అవినీతికి పాల్పడుతున్నాయని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పూర్తిగా విఫలమయ్యాయని, మహిళలకు హామీ ఇచ్చిన రూ. 2500 కూడా అమలు కాలేదని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఏకగ్రీవంగా గెలిచిన వార్డుల్లో కూడా ఇప్పుడు ఓట్ల కోసం డబ్బులు పంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొంటూ, బీఆర్ఎస్‌కు ప్రజలను ఓట్లు అడిగే నైతిక అర్హత లేదన్నారు.బీజేపీ పరకాలలో చైర్మన్ పదవి చేపడితే రూపాయి ఖర్చు లేకుండా ఇంటి నిర్మాణ పర్మిషన్లు ఇస్తామని తెలిపారు.దోమల నివారణతో పాటు పందులు, కోతుల బెడద నివారణకు ప్రతి కౌన్సిలర్ బాధ్యతగా కృషి చేస్తారని చెప్పారు.ప్రతి వార్డులో జనరిక్ మెడికల్ షాప్‌లు ఏర్పాటు చేస్తామని, అవినీతి జరిగితే ఏఐ ద్వారా ఆడిటింగ్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదించిన స్మార్ట్ మున్సిపాలిటీ విధానాన్ని పరకాలలో అమలు చేస్తామని పేర్కొంటూ,పట్టణంలోని ఇంటి పన్నులు పెంచబోమని హామీ ఇచ్చారు.ప్రతి వార్డులో చైర్మన్,కౌన్సిలర్ల ఫోన్ నెంబర్లు ప్రదర్శిస్తామని,ప్రతి ఇంటికి అంబులెన్స్ వెళ్లేలా రోడ్ల అభివృద్ధి చేస్తామని తెలిపారు.పరకాలకు మెడికల్ కాలేజీ నిర్మాణం,వ్యాపార రంగ అభివృద్ధే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తుందని పేర్కొంటూ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి ఆశీర్వదించాలని డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ప్రజలను కోరారు.

# వారపు సంత ప్రచారాన్ని ప్రారంభించిన సర్పంచ్ సుజాత



**కరకగూడెం, నేటిధాత్రి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మరియు సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు తిథి 13 – 2–2026 శుక్రవారం రోజున వారపు సంత ఏర్పాటు చేయడం కోసం పాలకవర్గంలో తీర్మానం చేయడం జరిగింది అందులో భాగంగా ఈరోజు సర్పంచ్ సుజాత ఉప సర్పంచ్ బుడగం రాము మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ జెండా ఊపి ప్రచారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎర్ర సురేష్, జలగం కృష్ణ, ముంజాల సాయిబాబా, వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దేశాయి బ్రదర్స్ లిమిటెడ్ యజమాని



**నితిన్ బాయ్ దేశాయ్ కి అశ్రునివాళి..**

**నిజాంపేట, నేటిధాత్రి:** మండల కేంద్రంలో దేశాయ్ బ్రదర్స్ లిమిటెడ్ యజమాని నితిన్ బాయ్ దేశాయి ఈనెల 8 న మరణించినందున నిజాంపేట దేశాయ్ మేనేజర్ భరత్ భాయ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఆత్మ శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కర్ణాటక మహారాష్ట్ర పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో దేశాయ్ బ్రదర్స్ లిమిటెడ్ బీడీ కంపెనీ ద్వారా లక్షలాది మందికి ఉపాధి కల్పించిన దేశాయి కంపెనీ యాజమాని నితిన్ బాయ్ మరణించినందున వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశాయి బ్రదర్స్ లిమిటెడ్ గుజరాతి స్టాప్,టేకు దారులు,బీడీ ప్యాకర్స్,చేకర్లు,తదితరులు పాల్గొన్నారు.

# క్యాతన్ పల్లి పుర పోరు రసవత్తరం

**గెలిపే లక్ష్యంగా వ్యూహాలు, ప్రతి వ్యూహాలు... పట్టు నిలుపుకునేందుకు ఎర్ర జెండా తో కారు దోస్తీ... సత్తా చాటేందుకు కాంగ్రెస్ ,కమలం యత్నం.. కీలకంగా మారనున్న నిరుద్యోగ ఓటర్లు...**




**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న క్యాతన్ పల్లి మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీ ఎన్నికలను సవాల్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది. కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సైతం నియోజకవర్గంలోని రెండు మునిసిపాలిటీలను కైవసం చేసుకోవాలనే ఏజెండాతో ముందుకెళ్ళినట్లు విశ్లేషకులు చెబుతున్నారు.పట్టు నిలుపుకునేందుకు గులాబీ దళం క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లో ఎర్రజెండాతో దోస్తీ కట్టాయి. సత్తా చాటేందుకు కాంగ్రెస్, కమలదళం ప్రయత్నాలతో క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల రాజకీయం వేడెక్కింది. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం సమయంలో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి అన్ని పార్టీలు శత విధాలా ప్రయత్నాలు చేశాయి. గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీల వ్యూహ, ప్రతి వ్యూహాలతో రాష్ట్రస్థాయి కీలక నేతలతో ప్రచారాలు హోరెత్తించారు. మున్సిపాలిటీలో 22 వార్డులు ఉండగా నిరుద్యోగ ఓటర్లు కీలకంగా మారనున్నారు. ఈ ప్రాంతంలో ఉపాధి లేక ప్రజలంతా వలస వెళ్లి పనులు చేసుకుంటున్నారు. ఈ మున్సిపల్ ఎన్నికలలో సరైన అభ్యర్థులను ఎంచుకునేందుకు ఓటర్లు సైతం ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనప్పటికీ మున్సిపాలిటీలోని 22 వార్డుల్లో నీ ఓటర్ల నాడి ఏంటో కొన్ని గంటల్లోనే తేలిపోనుంది. ప్రజలంతా మార్పును కోరుకుంటున్నారనే ప్రచారం మునిసిపాలిటీలో చక్కర్లు కొడుతోంది.



**హరీష్ రావు ప్రచారంతో మలుపు తిరిగిన ఓటరు నాడి..** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరేసి పట్టు నిలుపుకోవడమే ధ్యేయంగా చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రయత్నిస్తుండగా, మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎల్పి ఉపనేత తన్నీరు హరీష్ రావు రామకృష్ణాపూర్ పట్టణంలో ఏర్పాటుచేసిన ప్రచారంతో ఓటరు నాడి పూర్తిగా బిఆర్ఎస్ పార్టీ వైపు మళ్ళినట్లు రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రభుత్వం ఉన్నప్పుడు మున్సిపాలిటీ లో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే మరొక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు.

**అధికార పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం... కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి...** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలు చేపడుతుందని మునిసిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే అధికారంలో ఉన్న పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు ప్రచారం నిర్వహించడంతో ప్రజలు ఒకింత ఆలోచించినట్లు తెలుస్తుంది. మున్సిపాలిటీ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగిరేలా ఓటర్లంతా తీర్పునివ్వాలని వారు కోరారు. మున్సిపాలిటీని ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.

# ఎన్నికల వ్యయ పరిశీలకులు సందర్శన



**నర్సంపేట, నేటిధాత్రి:** రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం ఎన్నికల వ్యయ పరిశీలకులు శివకుమార్ నాయుడు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహించనున్న మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి చేపట్టిన పంపిణీ ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన సన్నాహాలు, స్ట్రాంగ్ రూమ్ భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న ఎన్నికల సామగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలింగ్ సామగ్రి సకాలంలో, సురక్షితంగా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు చేరేలా చర్యలు





తీసుకోవాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించిన పరిశీలకులు, లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద చేపట్టిన భద్రతా చర్యలను పరిశీలించి, బ్యాలెట్ పేపర్లు మరియు బ్యాలెట్ బాక్సుల భద్రతకు సంబంధించి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల వ్యయ నియంత్రణ, నియమ నిబంధనలు కచ్చితమైన అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ ఉమారాణి,జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి,జిల్లా పరిశ్రమల అధికారి నరసింహమూర్తి,మున్సిపల్ కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సీఎం కప్ హ్యాండ్బాల్ సీనియర్ బాలబాలికల క్రీడా పోటీలు



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం జయశంకర్ భూపాలపల్లి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన కుమార్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎం కప్ ల భాగంగా ఈ నెల 11- 02- 2026 తేదీన సీఎం కప్ జిల్లా స్థాయి హ్యాండ్బాల్ పోటీలను కాటారం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో జిల్లా స్థాయి హ్యాండ్బాల్ బాలబాలికల సీనియర్ పోటీలను నిర్వహించలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా డి వై ఎస్ ఓ రఘు ఈనెల 11తేదీన ఉదయం 9:30 గంటలకు కళాశాల హ్యాండ్బాల్ కోచ్ ఎం .వెంకటేష్,పీడీ మహేందర్, పి ఈ టి శ్రీనివాస్ కు రిపోర్ట్ చేయగలరని డివై ఎస్ఓ రఘు, భూపాలపల్లి జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కన్నబోయిన కుమార్ యాదవ్ తెలిపారు. కన్నెబోయిన కుమార్ యాదవ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మొబైల్ నెంబర్: 9848845202

# రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళను ప్రాణాపాయం నుంచి కాపాడిన మెడికవర్ వైద్యులు




**పటన్‌చెరు, నేటిధాత్రి:** రోడ్డు ప్రమాదాల సమయంలో మొదటి గంట అత్యంత కీలకమని, సరైన సమయంలో ఆసుపత్రికి చేరి చికిత్స పొందితే ఎంతటి తీవ్రమైన గాయాల నుంచైనా రోగిని రక్షించవచ్చని డా. ముడవత్ శశి వర్ధన్, కన్సల్టెంట్ ట్రామా ఁ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, మెడికవర్ హాస్పిటల్స్ -- చందానగర్ తెలిపారు. ఈ కేసులో అన్ని విభాగాల వైద్యులు సమన్వయంతో పనిచేయడం వల్లే రోగిణి ప్రాణాలు దక్కాయని ఆయన పేర్కొన్నారు. ఇస్నాపూర్ ప్రాంతంలో రోడ్డు దాటుతుండగా భారీ వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి మృతి అంచునకు చేరిన 58 ఏళ్ల మహిళకు మెడికవర్ హాస్పిటల్స్, చందానగర్‌లోని




వైద్యులు సమయానికి చికిత్స అందించి విజయవంతంగా ప్రాణాలను కాపాడారు. ప్రమాదంలో ఆమెకు ఛాతీకి తీవ్రమైన దెబ్బ తగిలి పక్క ఎముకలు విరగడం, ఊపిరితిత్తులకు గాయం, పొట్టలోని ప్లీహం (స్ప్లీన్) చీలిపోవడం, నడుము భాగంలోని ఎముకలు అలాగే కుడి తొడ కాలి ఎముకలు తీవ్రంగా విరగడం వంటి అనేక ప్రమాదకర గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఆమెను అత్యవసర స్థితిలో మెడికవర్ హాస్పిటల్స్‌కు తరలించారు. ఆసుపత్రికి చేరుకునే సమయంలో రోగిణి పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో, వైద్యులు వెంటనే ఆమెను ఐసీయూలో చేర్చి చికిత్స ప్రారంభించారు. పొట్టలో తీవ్రమైన అంతర్గత రక్తస్రావం జరుగుతున్నట్లు గుర్తించిన వైద్యులు ప్రాణాలను కాపాడేందుకు అత్యవసరంగా శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సను డా. బర్జీ సాయి దిలీప్, కన్సల్టెంట్ జనరల్, లేజర్ ఁ లాపరాస్కోపిక్ సర్జన్ విజయవంతంగా నిర్వహించగా, అనస్థీషియా, నొప్పి నియంత్రణ బాధ్యతలను డా. శ్వేత రాపోలు, కన్సల్టెంట్ అనస్థీషియాలజిస్ట్ ఁ ఇంటర్వెన్షనల్ పెయిన్ ఫిజీషియన్ సమర్థవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్సలో భాగంగా దెబ్బతిన్న ప్లీహాన్ని తొలగించారు. అనంతరం విరిగిన కుడి తొడ, కాలి ఎముకలకు ఆధునిక శస్త్రచికిత్సల ద్వారా రాడ్లు, ప్లేట్లు అమర్చారు. చికిత్స మొత్తం సమయంలో ఐసీయూలో రోగిణిని నిరంతరం పర్యవేక్షిస్తూ డా. రాజు సికిలమ్మెట్ల, కన్సల్టెంట్ ఇంటెన్సివిస్ట్ ఆధ్వర్యంలో క్రిటికల్ కేర్ బృందం కీలక సేవలు అందించింది. కొన్ని రోజుల పాటు వెంటిలేటర్, ఆక్సిజన్ సహాయంతో చికిత్స పొందిన రోగిణి క్రమంగా కోలుకుని, ప్రస్తుతం మాట్లాడే స్థితిలో పూర్తిగా స్థిరమైన ఆరోగ్యంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. మెడికవర్ హాస్పిటల్స్‌లోఅందుబాటులో ఉన్న ఆధునిక అత్యవసర మరియు ట్రామా వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన బహుశాఖ వైద్య బృందం కారణంగా ఇలాంటి అత్యంత క్లిష్టమైన రోడ్డు ప్రమాద కేసుల్లోనూ విజయవంతమైన చికిత్స సాధ్యమవుతోందని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు

# స్కూల్ యజమాన్యం నిర్లక్ష్యంతో అగ్నిప్రమాదం.



**బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్.**

**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండలం చల్లగరిగే గ్రామానికి చెందిన రైసింగ్ సన్ స్కూల్ వ్యాను ఫిట్నెస్ లేని బస్ లను తనిఖీ చేయకుండా ఆర్టిఏ అధికారులు మామూళ్ల మత్తును ఉండడం ద్వారాగత నాలుగు రోజుల క్రితం స్కూల్ నుండి పిల్లలను ఇంటికి తీసుకొచ్చే క్రమంలో జూకల్ గ్రామ శివారులో గల ఒకసారిగా మంటలు చెల్లరేగడంతో అందులోనున్న స్కూలు విద్యార్థి విద్యార్థులు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు మరియు బస్ డ్రైవర్ కిందికి దింపడంతో తల్లిదండ్రులులి ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన జరిగి మూడు రోజులు అవుతున్న క్రమంలో కూడా ఇప్పటివరకు కూడా అధికారులు స్కూల్ యజమాన్యంపై విచారణ జరపకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని బుర్ర వెంకటేష్ గౌడ్ ఆరోపించారు సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు మరియు జిల్లా డిఈఓ అధికారులు కూడా ప్రైవేట్ స్కూలు తనిఖీ చేయకుండా మామూళ్ల మత్తులో ఉన్నారని దీని ద్వారా విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తు ఇబ్బందికరంగా మారిందని ఆ పాఠశాల స్కూలు వ్యాన్ లో విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ప్రాణాపాయం లేదని కానీ ఒకవేళ ఏదైనా సంభవిస్తే వారి తల్లిదండ్రులకు తీరని శోకంగా మారేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బుర్ర వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజనాల రవీందర్ మణికుమార్ సదానందం శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**చేవెళ్ల మున్సిపల్ 18 వార్డులు 37 పోలింగ్ కేంధ్రాలు,**
**180 మంది పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణ**
**సిబ్బందికి పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ పంపిణి**
**పోలీసు భద్రత మధ్య పోలింగ్ కేంద్రాలకు తరలివెల్లిన సిబ్బంది**



**చేవెళ్ల,నేటిధాత్రి:**మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ కు సంబంధించి చేవెళ్ల మున్సిపల్ పట్టణంలోని ఫరా కళాశాల నందు మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ మెటీరియల్ ని సిబ్బందికి అందజేసేందుకు రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో మున్సిపల్ పట్టణంలోని ఇంజనీరింగ్ కళాశాలలో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఏర్పాట్లు చేశారు. మున్సిపల్ పరిధిలో 37 పోలింగ్ బూత్లలో పోలింగ్ జరుగనుంది. ఈ పోలింగ్ ప్రక్రియలో సుమారు 180 మంది సిబ్బంది పాల్గొననున్నారు. సిబ్బందికి పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన సామాగ్రిని వారికి అందించేందుకు కౌంటర్లను ఏర్పాటు చేసి పోలింగ్ మెటీరియల్ను అందజేశారు.

**ఆర్వో ఆధ్వర్యంలో పోలింగ్ మెటీరియల్ పంపిణి,,,**మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లకు అంతా సర్వం సిద్ధం చేశారు.పోలింగ్ మెటీరియల్ పంపిణికి ప్రక్రియకు అధికారులు, సిబ్బంది ఉదయమే పట్టణకేంద్రంలోని ఫరా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసినరిసెప్షన్ సెంటర్ కు చేరుకున్నారు. మెటీరియల్ పంపిణి ప్రక్రియలో భాగంగా ఆర్వోల ఆధ్వర్యంలో సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ సామాగ్రిని అందజేశారు.ఎన్నికల అధికారులు పోలింగ్ బూత్ ల వారీగా సిబ్బందికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల విధులను అప్పగించారు. బ్యాలెట్ బాక్స్ లు ఇతర ఎన్నికల సామాగ్రితో సిబ్బంది పోలీసు బందోబస్తుతో పోలింగ్ కేంద్రాలకు అధికారులు తరలివెళ్లారు.

**పోలింగ్ సిబ్బంది ప్రత్యేక బస్సులలో వారి వారి గమ్య స్థానాలకు తరలివెళ్ళారు,,,,,,,,,,,**
**37 పోలింగ్ కేంద్రాల్లో పాల్గొననున్న 180 మంది ఉద్యోగులు ,,,,,,,,,,**



చేవెళ్ల మున్సిపల్ ఎన్నికలో 18 వార్డులకు 37 పోలింగ్ కేంద్రాల్లో180 మందిఉద్యోగులు పాల్గొననున్నారు. 37 పోలింగ్ కేంద్రాలలో 6గురు ఆర్వోలతో ఒక్కో పోలింగ్ కేంధ్రానికి ఐదుగురు అధికారుల బృందంగా మొత్తం 18 వార్డులకు 180 మంది పివో, ఏపీవో, ఓపివో అధికారుల సిబ్బందితో ఎన్నికల విధులు అప్పగించారు. పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ పోలింగ్ స్టేషన్ ల వారిగా సిబ్బందికి సజావుగా జరగాలని ఏ ఒక్కరికి చిన్న లోటు రాకుండా మధ్యాహ్నం భోజనం వసతి పగడ్బందిగా ఏర్పాట్లు చేశారు. 11న పోలింగ్ స్టేషన్ లలో అన్ని వసతులు కల్పించామని తెలిపారు. పోలింగ్ రోజు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయనున్నామని కమిషనర్ వెంకటేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. వెంకటేశం,తహసీల్దార్ బి. కృష్ణయ్య, సీఐ భూపాల్ శ్రీధర్, షాబాద్, చేవెళ్ల పోలీస్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు రాఘవేందర్, అమరేందర్ రెడ్డి, ఆర్వో శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది, ఆర్వోలు,పివో , ఏపీవో, ఓపివో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ పూర్తయ్యే వరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**మున్సిపల్ ఎన్నికల నిర్వహిణకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు.**
**జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్**



**మహబూబాబాద్,నేటిధాత్రి:**మహబూబాబాద్ జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో జరుగుతున్న ఎన్నికల సందర్భంగా ప్రజలు స్వేచ్ఛాయుతంగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ తెలిపారు. ఎన్నికల విధుల్లో సుమారు 750 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించి భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్లు ఆయన వెల్లడించారు.మహబూబాబాద్ డిగ్రీ కళాశాలలో ఎన్నికల విధులకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నియమావళికి లోబడి ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ రోజు మాత్రమే కాకుండా, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్స్కు



చేరేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది తమకు కేటాయించిన కేంద్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి వెళ్లరాదని, రూట్ మొబైల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ప్రతి పోలీస్ అధికారి తన స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించే చిన్న సంఘటన జరిగినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు.పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తదితర వస్తువులు తీసుకువెళ్లడం పూర్తిగా నిషేధమని, పోలింగ్ బూత్లలో సెల్ఫీలు దిగడంపై కఠిన నిషేధం అమల్లో ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల 100, 200 మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండరాదని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికలు జరుగుతున్న అన్ని మున్సిపాలిటీల పరిధిలో బి ఎం ఎస్ ఎస్ సెక్షన్ 163 (పాత సెక్షన్ 144) అమల్లో ఉంటుందని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు. మొబైల్ రూట్ టీమ్‌లు ఎలాంటి సంఘటన జరిగినా తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఎన్నికలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్ కోరారు.

# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు సెలవు..**
**ఓటర్లు స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి..**
**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**



**నర్సంపేట,నేటిధాత్రి:**వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట లలో బుధవారం జిల్లాలో 11 న నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సర్వం సిద్ధమయ్యాయనిజిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 42 వార్డులు ఉండగా, 51,224 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఇందులో వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో 12 వార్డులు --10,526 మంది ఓటర్లు, నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 30 వార్డులు -- 40,698 మంది ఓటర్లు, ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.పోలింగ్ నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 30 పోలింగ్ లొకేషన్లలో 80 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో 22 సున్నితమైన, 27 సమస్యాత్మక 06 హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లను గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టామని చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 17 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు తెలిపారు. అయితే, అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. వోటింగ్ శాతం పెంచడానికి నర్సంపేటలో 2, వర్ధన్నపేటలో 2 ప్రత్యేక పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో ఒకటి గ్రీన్ పోలింగ్ బూత్ కాగా, మరొకటి మున్సిపాలిటీ పరిధిలోని సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్, శానిటేషన్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ విధానంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ బూత్ అని అన్నారు.పోలింగ్ నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియ పూర్తయ్యిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 96 మంది ప్రిసైడింగ్ అధికారులు, 286 మంది ఇతర పోలింగ్ అధికారులు (రిజర్వ్‌తో కలిపి) నియమించామని చెప్పారు.190 మంది పోలీసు అధికారులు సిబ్బందిని నియమించినట్లు తెలిపారుఅదేవిధంగా 18 మంది రిటర్నింగ్ అధికారులు, 18 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నియమించామని, కౌంటింగ్ సిబ్బందిని ముందుగానే గుర్తించి అవసరమైన శిక్షణ అందించినట్లు వెల్లడించారు.

**కౌంటింగ్ నిర్వహణ కోసం కౌంటింగ్ కేంద్రాలు......**కౌంటింగ్ నిర్వహణ కోసం జిల్లాలో రెండు కౌంటింగ్ కేంద్రాలను గుర్తించి నోటిఫై చేసినట్లు తెలిపారు. వర్ధన్నపేట మున్సిపాలిటికి వర్ధన్నపేట మునిసిపల్ కార్యాలయంలో, నర్సంపేట మున్సిపాలిటీకి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా ప్రాంగణాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు కూడా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.బ్యాలట్ బాక్సులు, బ్యాలట్ పేపర్లు సహా ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ పూర్తయ్యిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై పర్యవేక్షణ కోసం అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

**శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు..**ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 7 జోనల్ అధికారులు, 4 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 6 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ (ఎస్ఎస్‌టీలు) ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని చెప్పారు. సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ నిబంధనలు అమలులో ఉన్నాయని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బుధవారం పోలింగ్ జరిగే మున్సిపాలిటీ ప్రాంతాల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి అర్హత కలిగిన ఓటరు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగస్వాములవ్వాలని కలెక్టర్ కోరారు.ఎన్నికల నిర్వహణలో ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికార యంత్రాంగం సమన్వయంతో సహకరించి మున్సిపల్ ఎన్నికలను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పడాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద విజ్ఞప్తి చేశారు.

# ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డులు

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**నర్సంపేట,నేటిధాత్రి:**వరంగల్ జిల్లా పరిధిలో బుధవారం జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా తప్పనిసరిగా తమ తమ వెంట తీసుకపోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు.వరంగల్ కలెక్టర్ తన కార్యాలయం నుండి మాట్లాడుతూ ఈ నెల 11 న జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో ఓటర్ స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటిని చూపించి ఓటు హక్కును వినియోగించు కోవచ్చని కలెక్టర్ తెలిపారు. అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డులు :ఓటర్ గుర్తింపు కార్డు,ఆధార్ కార్డు,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు,ఫోటోతో కూడిన పోస్టాఫీస్ , బ్యాంక్ పాస్‌బుక్,కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్,పాన్ కార్డు,ఫోటోతో కూడిన ఎస్సీ / ఎస్టీ / బీసీ కుల ధృవీకరణ పత్రాలు,భారతీయ పాస్‌పోర్టు,ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్,కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డు,ఎంపీ / ఎమ్మెల్యే / ఎమ్మెల్సీ అధికారిక గుర్తింపు కార్డు,దివ్యాంగుల గుర్తింపు కార్డు,పట్టాదార్ పాస్ పుస్తకం,రేషన్ కార్డు,ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్,స్వాతంత్ర్య సమరయోధుల ఐడీ కార్డు,ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్‌పీఆర్ స్మార్ట్ కార్డు,ఓటర్ స్లిప్ తో పాటుపై గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టర్



**జహీరాబాద్,నేటిధాత్రి:**ఝరాసంగంకోహిర్ సంగారెడ్డి జిల్లా కోహిర్మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించారు. మండల కేంద్రంలోని కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఎన్నికల సామగ్రి పంపిణీ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన ఏర్పాట్లు, షామియానాలు తదితర అన్ని వసతులు కల్పించినట్లు అధికారులు తెలిపారు. వీటిపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పీ.ఓ., ఓ.పీ.ఓలతో కూడిన బృందాల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావు లేకుండా చెక్‌లిస్ట్ ప్రకారం పోలింగ్ సామాగ్రి పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది, పోలీసు బందోబస్తు సిబ్బందిని సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను కూడా పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో సాయుధ బందోబస్తు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారి దేవుజా, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ , తహసీల్దార్, సుప్రజ, ఎస్సైలు నరేష్, క్రాంతి కుమార్ తదితర స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలపై జాతీయ పోర్టల్ అవసరం - ఎంపీ గురుమూర్తి

**ప్రస్తుతం ప్రభుత్వం వద్ద అలాంటి ప్రతిపాదన లేదంటున్న కేంద్రం..**



**తిరుపతి,నేటిధాత్రి:**రెవెన్యూ, భూ సంబంధిత సమస్యలపై దేశవ్యాప్తంగా ప్రజలందరికీ ఒకే విధమైన, పారదర్శకమైన, కాలపరిమితితో కూడిన పరిష్కారం అందించేందుకు జాతీయ రెవెన్యూ ఫిర్యాదుల పరిష్కార పోర్టల్ ఏర్పాటు చేయాలనే అంశాన్ని తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి మంగళవారం పార్లమెంట్‌లో లేవనెత్తారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భూ వివాదాలు, భూ రికార్డుల లోపాలు, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని, దీని వల్ల సమయం, ధనం తీవ్రంగా నష్టపోతున్నాయని ఆయన ప్రశ్నలో పేర్కొన్నారు. రాష్ట్రాల భూ రికార్డులతో అనుసంధానం చేసి, ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించి, నిర్దిష్ట గడువులో పరిష్కరించే వ్యవస్థ అవసరమని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అయితే ఈ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. చంద్రశేఖర్ పెమ్మసాని ఇలాంటి జాతీయ పోర్టల్‌ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ప్రస్తుతం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. దీంతో దేశవ్యాప్తంగా రెవెన్యూ, భూ సంబంధిత సమస్యలపై కేంద్ర స్థాయిలో సమగ్ర పరిష్కార వ్యవస్థ లేకపోవడం దురదృష్టకరమని ఎంపీ మద్దిల గురుమూర్తి అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులోనైనా ప్రజలకు న్యాయం అందించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పునఃపరిశీలించాలని ఆయన కోరారు...


# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



**భూపాలపల్లి,నేటిధాత్రి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేయనున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు చంద్రగిరి శంకర్ కోరారు. భూపాలపల్లి పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను ఏప్రిల్ 1 నుండి అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నందున, ఇందుకు వ్యతిరేకంగా పోరాట ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఈ కార్మిక వ్యతిరేక విధానాల వలన దేశంలోని సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఇతర రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా సాధించుకున్న హక్కులను హరించి వేయడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కొత్త సంస్కరణలకు దారితీసిందని, ఈ విధానాలు కార్మిక కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఎందుకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న అఖిల భారత సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగిందని, ఈ సమ్మెను దేశంలోని కార్మిక వర్గం విజయవంతం చేయాలని చంద్రగిరి శంకర్ కోరారు.

# ఏఐఎంఐఎం పార్టీ విజయంతోనే పురపాలక సంఘం అభివృద్ధి

**ఎన్నికల్లో ఏఐఎంఐఎం అభ్యర్థులకు ఆదరించండి**
**ఏఐఎంఐఎం మండల అధ్యక్షులు షేక్ రబ్బాని**



**జహీరాబాద్,నేటిధాత్రి:** జహీరాబాద్,పురపాలక సంఘం ఎన్నికల్లో ఏఐఎంఐఎం పార్టీ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధిస్తే మున్సిపాలిటీలు గణనీయంగా అభివృద్ధి సాధిస్తాయని ఝరాసంగం ఏఐఎంఐఎం పార్టీ మండల అధ్యక్షులు షేక్ రబ్బాని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగనున్న ఎన్నికల్లో ఏఐఎంఐఎం పార్టీ పక్షాన పెద్దఎత్తున ఓట్లు వేస్తే పట్టణాల అభివృద్ధికి ఓటు వేసినట్టే నని, జహీరాబాద్ పట్టణ, కోహిర్ పట్టణాల అభివృద్ధి కోసం పార్లమెంట్ సభ్యులు పార్టీ అధ్యక్షులు బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆశీస్సులతో అభివృద్ధి సాధిస్తాయని, పార్టీకి పట్టం కడితే వారు మరింత బాధ్యతాయుతంగా అభివృద్ధి చేస్తారని, కావున పట్టణ ఓటర్లు అభివృద్ధి, సమర్థతకు పెద్దపీట వేసి ఏఐఎంఐఎం పార్టీ విజయానికి తోడ్పాటు అందించాలని మండల అధ్యక్షులు షేక్ రబ్బాని కోరారు.


# ఫిర్యాదు చేస్తే బెదిరిస్తారా

**ఆర్టీఐ కార్యకర్తలకు రక్షణ కరువు**
**ఆర్టీఐ కార్యకర్తలకు రక్షణ జీవో కానీ అధికారుల చర్యలు మాత్రం శూన్యం**
**ఆర్టీఐ దరఖాస్తు చేసినందుకు జిపిఓ మద్దెల రవి బెదిరింపు**
**జిల్లా కలెక్టర్ కు మరియు మొదటి పట్టణ పోలీస్ స్టేషన్లో ప్రాణభయం ఉందని ఫిర్యాదు**




**డ్రైవ్,నేటిధాత్రి:** నా పైనే ఆర్టీఐ వేస్తావా ఫిర్యాదు చేస్తావా నువ్వు ఎవరివి నువ్వు అధికారివా నీకేం అవసరం నా దగ్గరికి వచ్చే ముఖం ఉందా నువ్వు ఎవరివిరా ఐదు లక్షలు అడగలేదా అంటూ ఒక అవినీతి అధికారి ఒక ఆర్టీఐ కార్యకర్త షాదుల్ కు ఫోన్ చేసి రికార్డు చేసుకో అంటూ బెదిరిస్తున్న వైనం ప్రస్తుతం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ప్రస్తుతం దుబ్బాక మండలం రాజక్క పేట గ్రామంలో జిపిఓగా విధులు నిర్వహిస్తున్న మద్దెల రవి అతని ఉద్యోగానికి సంబంధించిన అర్హత పత్రాలు న్యాయపరంగా లేవని జూనియర్ అసిస్టెంట్ పదవికి అతను అర్హుడు కాదని పూర్తి ఆధారాలు సేకరించిన తర్వాత కౌన్సిల్ ఫర్ ఆర్.టి.ఐ స్టేట్ ప్రెసిడెంట్ షాదుల్ సిద్దిపేట





జిల్లా కలెక్టర్ గారికి నేరుగా గత సంవత్సరం నవంబర్ 24న ఇట్టి అధికారిపై విచారణ జరిపించగలరని ఫిర్యాదు చేశారని తెలిపారు. తరువాత అట్టి ఫిర్యాదు పై ఏమైనా చర్యలు తీసుకున్నారా తీసుకుంటే వారి వివరాలు ఏమిటి అని ఈనెల 4 తేదీన సమాచార దరఖాస్తు చేశారని తెలిపారు. తదనంతరం ఈనెల 6న నాకు చరవాణి ద్వారా ఫోన్ చేసి నోరు అదుపు లేకుండా తిడుతూ నువ్వు ఎవరివి రా, అధికారివ, నాపైన ఆర్టీఐ వేస్తావా అంటూ నా ఎదురుగా వచ్చి మాట్లాడు అంటూ నాపై దుర్భశ లాడుతూ భయబ్రాంతులకు గురి చేసే విధంగా బెదిరించారని అంతే కాకుండా ఐదు లక్షలు అడగలేదా అంటూ నాపై అభినందలు వేస్తూ భయభ్రాంతులకు గురిచేశాడని అట్టి అధికారి నుంచి నాకు ప్రాణహాని ఉందని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశానని అతని నుంచి నన్ను కాపాడి అతని ఉద్యోగం పై పూర్తి విచారణ జరపాలని కఠిన చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ ఫర్ ఆర్.టి.ఐ రాష్ట్ర అధ్యక్షులు షాదుల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# న్యాల్కల్ లో పశు వైద్య సంరక్షణ కార్యక్రమం రైతులకు సూచనలు



**జహీరాబాద్,నేటిధాత్రి:** న్యాల్కల్ మండలం రామతీర్థం గ్రామంలో పశు వైద్య సంరక్షణ కార్యక్రమం నిర్వహించారు. పశు వైద్యుడు డాక్టర్ గణేష్ పశువులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందించి, రైతులకు సంరక్షణపై సూచనలు చేశారు. గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మమ్మ మాట్లాడుతూ, పశువుల ఆరోగ్యం మెరుగుపడితే రైతుల ఆర్థిక స్థితి బలపడుతుందని, ఇలాంటి కార్యక్రమాలు తరచుగా జరగాలని తెలిపారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలు పొందారు.

# తుర్కకాశ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా ఇమామ్ ఉపాధ్యక్షులుగా ఎస్కే మున్న**



**అయినవోలు,నేటిధాత్రి:** అయినవోలు మండలం లింగమొరిగూడెం గ్రామంలో మంగళవారం తుర్క కాశ సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడిగా ఎం.డి. ఇమామ్‌ను, ఉపాధ్యక్షుడిగా ఎస్‌కే. మున్నాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారుడిగా ఎస్‌కే. మదర్ (చంటి)ను, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కే. చిన్న మదర్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, సంఘ ఐక్యత, ప్రజా సంక్షేమం కోసం కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా నేతలు సంకల్పం వ్యక్తం చేశారు.

# సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలి

**ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించాలి.**
**ఈ నెల 15 నుంచి 17 వరకు జాతర నిర్వహణ.**
**భక్తుల నుంచి ఫిర్యాదు రాకుండా ఏర్పాట్లు చేయాలి**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**




**ములుగు, నేటిధాత్రి:** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఈవో లతో కలిసి ఆయా శాఖల అధికారులతో జాతర సమన్వయ సమావేశం నిర్వహించారు.మహా శివరాత్రి జాతర సందర్భంగా పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, హెల్ప్ సెంటర్ ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల పై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు మహా శివరాత్రి మహోత్సవ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జాతర కు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.
ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో పూజా స్టోర్ దగ్ధం దురదృష్టకరం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




**భూపాలపల్లి,నేటిధాత్రి:** భూపాలపల్లి పట్టణంలోని కాళేశ్వరం రోడ్డులో మహేశ్వర పూజా స్టోర్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధం అవ్వడం దురదృష్టకరమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. షార్ట్ సర్క్యూట్ తో బుక్క దుకాణం పూర్తిగా కాలిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత వ్యాపారిని పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ ప్రమాదం దురదృష్టకరమన్న ఎమ్మెల్యే, ప్రభుత్వం తరపున అందుబాటులో ఉన్న అన్ని విధాలా సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అగ్నిప్రమాదాల పట్ల వ్యాపారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవన్ షాపు ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు

# సహజ వనరులను దోచుకుంటున్న పట్టించుకోని అధికారులు

**మారేపెల్లి మల్లేష్.**
**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి.**



**చిట్యాల,నేటిదాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట శివారుకు సంబంధించిన టేకులబోడుగుట్టకు సంబంధించి కొంతమంది అక్రమంగా మట్టిని తరలిస్తు గుట్టనులూటి చేస్తున్న చూసి చూడనట్లుగా అధికారులు వ్యవహరించడంతో ఇష్టానుసారంగా వారి దందా కొనసాగుతుందని ఆరోపిస్తున్నాం. అక్రమార్కులు వారు తీసుకున్న పర్మిషన్ కంటే ఎక్కువ మొత్తంలో మట్టిని తరలిస్తూ సహజ వనరులను దోచుకుంటున్నారని తెలుపుతున్నాం. ప్రభుత్వ అధికారులు పట్టించుకోకుండా ఉండడంతోనే ఇదంతా జరుగుతుందని ఆరోపిస్తున్నాం అక్రమ మట్టి తరలింపు విషయం అధికారులకు తెలిసినా కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల సహజ వనరుల లూటీ తో భవిష్యత్తులో పర్యావరణం దెబ్బతింటుందని దాంతో మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుందన్నారు
పర్యావరణముప్పుతో సకాలంలో వర్షాలు కురవక పంటలు పండక



మానవ జీవనానికి ప్రమాదం వాటిల్లుతుందని తెలుపుతున్నాం. టేకుల బోడు గుట్టను అక్రమంగా పట్టాలు చేయడం దాని పక్కన ఉన్న విస్తారంగా ఉన్న భూములపై సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములను కాపాడాలని మట్టి అక్రమార్కుల దందాపై తక్షణమే చర్యలు చేపట్టి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు,

# గచ్చిబౌలి అభివృద్ధికి రూ. 920 కోట్లు

**పదవి ఉన్నా లేకున్నా మీ వెంటే ఉంటా.. గచ్చిబౌలి అభివృద్ధి నా లక్ష్యం: కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిలి**



**శేరిలింగంపల్లి,నేటిధాత్రి:** గడచిన ఐదు సంవత్సరాల కాలంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలో సుమారు రూ. 920 కోట్లతో రికార్డు స్థాయి అభివృద్ధి పనులు చేపట్టామని గచ్చిబౌలి కార్పొరేటర్ శ్రీ వి. గంగాధర్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం గౌలిదొడ్డిలోని వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తన ఐదేళ్ల పాలన నివేదికను ప్రజల ముందుకు ఉంచారు.మౌలిక వసతులు: డివిజన్‌లోని నల్లగండ్ల, గోపన్‌పల్లి, గౌలిదొడ్డి, ఖాజాగుడ వంటి 20కి పైగా ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైటింగ్ పనులు 90 శాతానికి పైగా పూర్తి చేశాం. ముఖ్యంగా నల్లగండ్ల డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాం.సంక్షేమం: కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాల ద్వారా వందలాది మంది లబ్ధిదారులకు అండగా నిలిచాం.ప్రజా సౌకర్యాలు: గోపన్‌పల్లి తండాలో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, గచ్చిబౌలి స్టేడియం ఆధునీకరణ, పార్కులలో వాకింగ్ ట్రాక్‌లు మరియు శ్మశానవాటికల సుందరీకరణ చేపట్టాం.ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ.. "ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన నేను, స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గారి సహకారంతో నిధులు తెచ్చి అభివృద్ధికి కృషి చేశాను. ఖాజాగుడ డంపింగ్ యార్డ్ తరలింపు, స్టేడియం మరమ్మతులపై ప్రత్యేక దృష్టి పెట్టాను. పదవి ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల మధ్యే ఉండి సమస్యల పరిష్కారానికి పోరాడతాను" అని స్పష్టం చేశారు.తనకు సహకరించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, ఎంపీ విశ్వేశ్వర రెడ్డి గారికి, జోనల్ కమిషనర్ మరియు ఇతర అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక నేతలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 12న జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయండి

**4 లేబర్ కోడ్స్ను రద్దు చేయాలి కార్మిక హక్కులను రక్షించుకుందాం**
**ఎఐసిసిటియు కన్నూరి దనియల్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి**



**డ్రైవ్,నేటి ధాత్రి:** భారతదేశంలో స్వతంత్రానికి పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులు, చట్టాలను రక్షించుకుందాం. యావత్తు కార్మికుల ఐక్యతను చాటుదాం. దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించి, ఫిబ్రవరి 12 తేదీ 2026 న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక జాతీయ కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని ఎఐసిసిటియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కన్నూరి దనియల్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి.కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కొనసాగిస్తూ అమలు చేయాలి. 8 గంటల పని విధానం షరతులు లేకుండా అమలు చేయాలి.కార్మికులు అంటే బానిసలు కాదు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలి.ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి పని భద్రత ఇవ్వాలి.అభివృద్ధి అంటే కార్పొరేట్ పెట్టుబడుదారులే కాకుండా కార్మికులందరి అభివృద్ధికి ఉపయోగపడాలి. జిబి జి రామ్ జి చట్టం రద్దు చేయాలి.జాతీయ విత్తన చట్టం రద్దు చేయాలి విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలి.బిజెపి ప్రభుత్వం కార్మికుల, ప్రజా వ్యతిరేక విధనాలు ఉపసంహరించుకోవాలి. వారు డిమాండ్ చేశారు

# మల్యాల గ్రామపంచాయతిలో కేవైసీ అప్డేట్స్ మరియు సైబర్ మోసాలపై ప్రత్యేక అవగాహన సదస్సు



**చందుర్తి,నేటిధాత్రి:** ఈ రోజు ఆర్బీఐ ఫైనాన్షియల్ లిటరసీ వీక్ 2026 లో భాగంగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మల్యాల బ్రాంచ్ మరియు స్థానిక అధికారుల సమన్వయంతో మల్యాల గ్రామపంచాయతిలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గౌరవనీయులైన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ జి ఎం సురేష్, మల్యాల బ్యాంక్ మేనేజర్ తిరుపతి, చందుర్తి ఎంపీడీవో రాధా,చందుర్తి ఎంపీఓ ప్రదీప్ కుమార్, అలాగే సర్పంచ్ శ్రీ శారద, మరియు ఉపసర్పంచ్ అనపర్తి నరేష్, వార్డ్ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ మందాల ఆబ్రహం, మాజీ సర్పంచ్ గట్టు లక్ష్మీనారాయణ, సెక్రటరీ నరేందర్ హాజరై గ్రామస్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేవైసీ అప్‌డేషన్, మ్యూల్ అకౌంట్ల నివారణ, సైబర్ మోసాలపై అవగాహన, సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు వంటి ముఖ్యమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

# గెలుపుకు దగ్గరలో 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అస్మితచంద్రకాంత్ రెడ్డి



**కల్వకుర్తి,నేటిధాత్రి:** 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అస్మిత చంద్రకాంత్ రెడ్డి వార్డు గెలుపు దగ్గరలో ఉన్నారు తన సొంత మేనిఫెస్టోను రూపొందించి వార్డు సభ్యులకు తన సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని వార్డు సభ్యులకు హామీ ఇచ్చారు సీసీ రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు ప్రభుత్వం నుంచి వచ్చే ఎలాంటి పథకాలైన అర్హులకు అందే విధంగా చూస్తానని తెలియజేశారు వార్డు సభ్యులందరూ నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు

# వరంగల్‌లో దట్టమైన పొగమంచు

**100 ఫీట్ల రోడ్డుపై ప్రమాదకరంగా మారిన పైపులు**

**పైపులు తొలగించండి మేడం.. మున్సిపల్ కమిషనర్ కు స్థానికుల విన్నపం**



**నేటిధాత్రి,వరంగల్:**వరంగల్ నగరాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసిన వేళ, కాశిబుగ్గ నుంచి ఏనుమాముల మార్కెట్‌కు వెళ్లే 100 ఫీట్ల రోడ్డుపై మధ్యలో నిలిచిపోయిన పైపులు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డుమధ్యలోనే ఉన్న ఈ పైపులు ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పొగమంచు కారణంగా రోడ్డుపై స్పష్టత తగ్గిన పరిస్థితుల్లో పైపులు ఎక్కడున్నాయో తెలియక వాహనాలు అటువైపు దాటేందుకు ఇబ్బందిపడుతున్నాయి. ముఖ్యంగా ఉదయం వేళ స్కూల్‌కు వెళ్లే చిన్నారులు, స్కూల్ బస్సులు, ఆటోలు, ఉద్యోగులకు తీసుకెళ్లే వాహనాలు, చిరు వ్యాపారులు ఈ మార్గంలో ప్రయాణించాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు.రోడ్డుకు మధ్యలో ఎలాంటి డివైడర్ లేకపోవడం, పైగా ఈ పైపులు అలాగే ఉండిపోవడంతో ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రమాదం కారణంగా నలుగురు మృతి చెందారు. ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా వరంగల్ గ్రేటర్ మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డు మధ్యలో ఉన్న పైపులను వెంటనే తొలగించి, భద్రత కోసం డివైడర్ ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# మున్సిపల్ ఎన్నికలు తెలంగాణలోని ఆ ప్రాంతాల్లో వైన్స్ బంద్

**రేపు సాయంత్రం వరకు ఆంక్షలు**

**ఓట్ల లెక్కింపు రోజైన 13న కూడా మద్యం అమ్మకాలపై నిషేధం**

**నిబంధనలు మీరితే లైసెన్సులు రద్దు చేస్తామని అధికారుల హెచ్చరిక**

**123 పట్టణ స్థానిక సంస్థలకు ఎల్లుండి పోలింగ్**



**జహీరాబాద్,నేటిధాత్రి:**తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికార యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించేందుకు వీలుగా పోలింగ్ జరిగే ప్రాంతాల్లో రెండు రోజుల పాటు మద్యం దుకాణాలు, బార్లను మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.ఎన్నికల ప్రచారం ముగిసే సమయమైన ఇవాళ సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ ముగిసే ఫిబ్రవరి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం అమ్మకాలపై పూర్తి నిషేధం విధిస్తున్నట్లు ఎన్నికల, ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రకటించారు. అంతేకాకుండా ఓట్ల లెక్కింపు జరిగే ఈ నెల 13వ తేదీన కూడా పూర్తిస్థాయిలో వైన్స్, బార్లను మూసివేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ నిబంధనలను అతిక్రమించి ఎవరైనా మద్యం విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభపెట్టకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నివారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఆంక్షలు కేవలం ఎన్నికలు జరిగే 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలోనే అమల్లో ఉంటాయని, రాష్ట్రవ్యాప్తంగా వర్తించవని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థలకు ఎల్లుండి పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ పోలింగ్‌లో సుమారు 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ నెల 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు.కాగా, రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు మహబూబ్‌నగర్, మంచిర్యాల, కొత్తగూడెం, నల్గొండ, కరీంనగర్, రామగుండం, నిజామాబాద్ కలిపి మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మట్నత్తం 2,996 వార్డులకు అభ్యర్థులు బరిలో ఉన్నారు.హా

# పాతూరి సాధనకు పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా ప్రదానం



**నేటిధాత్రి,వరంగల్:**వరంగల్ జిల్లా వర్ధన్నపేట పర్వతగిరి మండలం శ్రీనగర్ గ్రామానికి చెందిన పాతూరి సాధనకు జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ విభాగంలో డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టా లభించింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన 56, 57, 58వ బ్యాచ్‌ల కంబైన్డ్ కాన్వకేషన్ కార్యక్రమం సోమవారం రాజేంద్రనగర్‌లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా సాధన పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టాను స్వీకరించారు. ఇదే విశ్వవిద్యాలయంలో బీఎస్సీ, ఎమ్మెస్సీతో పాటు పీహెచ్‌డీ వరకు పూర్తి చేయడం విశేషంగా నిలిచింది.సాధన తల్లిదండ్రులు పాతూరి నరసింహారావు, శారద తమ కుమార్తె సాధించిన ఈ ఘన విజయాన్ని తమ జీవిత కష్టాలకు లభించిన ఫలితంగా పేర్కొంటూ ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, సాధన భర్త మధుర గీత్, మామగారు రావెళ్ల రామారావు (వరంగల్ స్పెషల్ బ్రాంచ్ సబ్‌ఇన్‌స్పెక్టర్), అత్తయ్య సుగుణ ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సాధన భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన యువతి ఉన్నత విద్యలో రాణించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పలువురు ప్రశంసించారు.

# 28 వ వార్డులో రజిని భారతి గెలుపు ఖాయమే

**ప్రజాసేవే ధ్యేయంగా గతంలో నర్సంపేట సర్పంచ్ గా సేవలు**

**స్వయంకృషి పట్టుదలతో అనేక సంక్షేమ,మహిళా సాధికారిత కార్యక్రమాలు**

**28 వ వార్డును కౌన్సిలర్ గా ఆశీర్వదించండి..మోడల్ వార్డుగా అభివృద్ధి చేస్తా..**

**నర్సంపేట 28 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిలువేరు రజిని భారతి రమేష్**



**నర్సంపేట,నేటిధాత్రి:**వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న ఎన్నికలలో 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చిలువేరు రజినీ భారతి రమేష్ గెలుపు ఖాయమే అయ్యింది. ప్రజాసేవే ధ్యేయంగా గత 30 సంవత్సరాలుగా రజని భారతి రమేష్ కుటుంబం నర్సంపేట పట్టణంలో సుపరిచితులే. గతంలో నర్సంపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా రజినీ భారతి ప్రజలకు అనేక విధాలుగా సేవలు అందించారు. తన భర్త వ్యాపారవేత్త చిలువేరు రమేష్ సహకారంతో స్వయంకృషి పట్టుదలతో ప్రజలకు సేవలు చేస్తూ... అనేక మహిళ సమన్వయ సమితి, సంక్షేమ,మహిళా సాధికారిత కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ మహిళగా రజనీభారతి ప్రశంసలు పొందారు. చిలువేరు రజినీ భారతి రమేష్ కుటుంబం నిత్యం ప్రజల వెంట ఉంటూ వారికి చేదోడువాదోడుగా సహకారాలు చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా 28వ వార్డులో బరిలోకి దిగిన రజనీభారతి గత వారం రోజులుగా గడపగడపన ప్రచారం చేపట్టగా ఆ వార్డు ప్రజలు ఆమెకు స్వాగతాలు పలుకుతూ రజనీ భారతి గెలుపుకు మద్దతుపలికారు. 28వ వార్డులో కాంగ్రెస్ పార్టీతో కలిపి ప్రముఖ పోటీ ఉన్నప్పటికీ రజిని భారతి వైపే ప్రజలు మొగ్గుచూపుతూ ఆమె గెలుపు ఖాయమే అని ప్రజలు మద్దతు తెలుపుతున్నారు.28వ వార్డు ప్రజల అభివృద్ధే నా లక్ష్యం..నా వార్డు ప్రజల అభివృద్ధే లక్ష్యమని 28 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిలువేరు రజిని భారతి రమేష్ తెలిపారు. గతంలో నర్సంపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రజలు అవకాశం ఇస్తే.. వారి అభివృద్ధే లక్ష్యంగా ఎనలేని సేవలు అందించానని అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇప్పటికే రూ.80 కోట్ల నిధులతో ప్రధాన అంతర్గత సిసి రోడ్లు డ్రైనేజీలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో 28 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చెయ్యి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తే పట్టణంలోని అన్ని వార్డులలో.. 28వ వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రజల నుండి ఏలాంటివి ఆశించకుండా వార్డు ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు అన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు పూర్తి స్థాయిలో ఎమ్మెల్యే మాధవరెడ్డి సహకారంతో అందిస్తానని,చెయ్యి గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిలువేరు రజిని భారతి రమేష్ ప్రజలను కోరారు.





# బిఆర్ఎస్ జెండా తప్పకుండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్ రావు ,డీసీఎంస్ చైర్మన్ శివ కుమార్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్ మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్,మాజి డి ఆర్ యు సి సి మెంబర్ షేక్ ఫరీద్,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,ఆర్ సుభాష్,కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు, నాయకులు మాట్లాడుతూ జహీరాబాద్, కోహిర్ మున్సిపల్ లో బిఆర్ఎస్ జెండా తప్పకుండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు . 37 వార్డులలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన అభ్యర్థులకు బిఆర్ఎస్ టికెట్లు ఇచ్చామని తెలిపారు. 6 గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. మహిళలు, వృద్ధులకు పెన్షన్లు ఇవ్వకపోవడంతో ప్రజలు మళ్లీ కేసీఆర్ వైపు ఆశగా చూస్తున్నారని అన్నారు. ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో జహీరాబాద్, కోహిర్ లో బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# న్యాల్కల్ మండల నీటివనరుల గణన పూర్తిచేయాలని ఆదేశం



**జహీరాబాద్,నేటిధాత్రి:**న్యాల్కల్ మండల పరిధిలోని అన్ని నీటివనరుల గణనను ఫిబ్రవరి 15వ తేదీలోగా పూర్తిచేయాలని తహసీల్దార్ ప్రభులు అధికారులను ఆదేశించారు. న్యాల్కల్ మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో, నీటివనరుల గణన ప్రక్రియను వేగవంతం చేసి, ప్రభుత్వానికి ఖచ్చితమైన వివరాలు అందజేయాలని ఆయన సూచించారు. గణనలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నివేదికలను సమయానికి పంపాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ, మండల గణాంక అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓలు, జీపీఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బ్యాంక్ సొసైటీ కేవైసీ అప్డేట్ చేసుకోనుటకు అవగహన సదస్సు




**జహీరాబాద్,నేటిధాత్రి:**ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఝరాసంగం సొసైటీ యందు లీడ్ బ్యాంక్ ఆఫీస్ సంగారెడ్డి జిల్లా వారు 2026 భాగంగా బ్యాంకులలో మరియు సొసైటీలో అకౌంట్ కలిగిన సభ్యులు, రైతులు, కేవైసీ - అప్డేట్ చేసుకోని వుంటే సైబర్ నేరగాళ్ళ నుంచి ముప్పు తగుతుందని, అలగే రైతులు, ఆకౌంట్ కలిగి ఉన్న వారు ఆదార్ కార్డ్, పాన్ కార్ట్, భూమి పటాదార్ పాస్ బుక్ జిరాక్స్ తీసుకోని బ్యాంక్, సొసైటీ లలో కేవైసీ - అప్డేట్ చేసుకోగలరని లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ నర్సింగ్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ మేనేజర్ రాజు, సొసైటీ సెక్రటరీ షైక్ నిసార్ అహ్మద్, సోసైటీ సిబ్బంది రమేష్ చారి, షేక్ సులేమాన్ నవీన్, మన్నేరాంసింగ్, సాయి క్రిష్ణ, రైతులు సంఘ సభ్యులు, తదితరులు పాల్గోని ఈ యొక్క కార్యక్రమని విజయవంతం చేశారు.


# మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఈనెల 11న పబ్లిక్ హాలిడే

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య**



**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా: రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11న పబ్లిక్ హాలిడే ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11న ఎన్నికలు జరగనున్న సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, జిన్నారం, ఆందోల్--జోగిపేట, ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ--ప్రైవేటు సంస్థలు, వ్యాపార సంస్థలకు ఈ పబ్లిక్ హాలిడే వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా, సంబంధిత మున్సిపాలిటీల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు మరియు వ్యాపార సంస్థల్లో (ఫర్మలు) పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్, 1881 ప్రకారం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణకు వినియోగించే అన్ని ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలకు ఫిబ్రవరి 10 (మంగళవారం) నాడు కూడా సెలవు ప్రకటించినట్లు పేర్కొన్నారు. అలాగే, ఓట్ల లెక్కింపు కోసం వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల భవనాలకు లెక్కింపుకు ముందు రోజు ఫిబ్రవరి 12 (గురువారం) మరియు లెక్కింపు రోజు ఫిబ్రవరి 13 (శుక్రవారం) రెండు రోజుల పాటు లోకల్ హాలిడే వర్తిస్తుందని తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య కోరారు.

# మహాశివరాత్రికి 10 ప్రత్యేక బస్సులు ఆర్ఎం విజయ్ భాస్కర్



**జహీరాబాద్,నేటిధాత్రి:**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఝరాసంగం క్షేత్రానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం జహీరాబాద్ డిపో నుంచి 10 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్ఎం విజయ్ భాస్కర్ తెలిపారు. ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని, భక్తుల రద్దీని బట్టి అదనపు బస్సులు కూడా నడుపుతామని ఆయన పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఒక్క భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలతో రద్దీనిబట్టి బస్సులు నడుపుతామన్నారు,

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు భద్రతా ఏర్పాట్లు పూర్తి

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్**

**ఎన్నికల నిర్వహణకు 450 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు**

**ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో సెక్షన్ 163 BNSS 144 సెక్షన్ అమలు**



**భూపాలపల్లి,నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ తెలిపారు.ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ శ్రీ నరేష్ కుమార్ ఎన్నికల విధుల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో పోలీసు అధికారులు, సిబ్బందితో బ్రీఫింగ్ నిర్వహించారు. ఎన్నికల ప్రాముఖ్యత, విధుల నిర్వహణలో పాటించాల్సిన నియమాలు, సిబ్బంది చేయవలసిన చేయకూడని అంశాలపై అడిషనల్ ఎస్పీ సమగ్రంగా వివరించారు.భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం 86 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగింది.ఇందులో 26 లొకేషన్స్ ఉన్నాయి. ఎన్నికల భద్రత కోసం 450 మంది పోలీసు సిబ్బందిని నియమించడం జరిగింది. పోలింగ్ సామగ్రిని పటిష్ట ఎస్కార్ట్‌తో తరలించేందుకు 8 రూట్లలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి రెండు రూట్లకు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి తో పాటు స్ట్రైకింగ్ ఫోర్స్, ప్రతి నాలుగు రూట్లకు డీఎస్పీ స్థాయి అధికారి తో పాటు స్ట్రైకింగ్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. అదనంగా స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, సీఐల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, ఎస్ఐల ఆధ్వర్యంలో పెట్రోలింగ్ టీమ్స్, రూట్ మొబైల్స్ మరియు బ్లూ కోర్ట్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో ఒక అడిషనల్ ఎస్పీ, ముగ్గురు డిఎస్పీలు, పది మంది సీఐలు, 30 మంది ఎస్సైలు, మిగతా పోలీస్ సిబ్బంది ఉన్నారుఎన్నికల సందర్భంగా పోలీసుల విధి విధానాలపై స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చినట్లు తెలిపారు. పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా, ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సెల్ ఫోన్లు,ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డిఎస్పి సూర్యనారాయణ,సిఐలు ఆర్ఐ, ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# రంగంలోకి కేంద్రం...

# పడుతోంది మిల్లర్ల భరతం?




## "నేటిధాత్రి" కథనానికి కదిలిన కేంద్రం!





మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి






మిల్లు యజమాని బంధువు ఇంట్లో సోదాలు నిర్వహిస్తున్న ఈడీ అధికారులు

## "ఈడి" రంగంలోకి దిగింది మిల్లర్ల ఇళ్లపై మెరుపు దాడి మొదలైంది.

## "నేటిధాత్రి" కథనాలతో "ఈడి" రంగంలోకి దిగుతుందని మిల్లర్లు ఊహించలేదు.

**అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలించిన అక్రమ మిల్లర్లు**

రాష్ట్ర ప్రభుత్వాన్ని, పాలక పెద్దలను నమ్ముకొని తప్పించుకోవాలనుకున్న మిల్లర్లు? వడ్లు తీసుకున్నారు.. బియ్యం అమ్ముకున్నారు.

- లెక్కలు చెప్పకుండా తప్పించుకు తిరుగుతున్నారు.
- ఆస్తులు సంపాదించుంటూ ప్రభుత్వాన్ని మోసం చేస్తూ వస్తున్నారు.
- అన్నింటిపై "నేటిధాత్రి" దృష్టి పెట్టింది?
- జరుగుతున్న మోసాలన్నిటి లెక్కలు తెల్చాలని కేంద్రాన్ని "నేటిధాత్రి" కోరింది.

## "జిఎం వుండగా దిగులెందుకు దండగ" అనే "నేటిధాత్రి" కథనానికి స్పందన.

## "నేటిధాత్రి" కథనానికి శీఘ్రంగా కదిలిన కేంద్రం..చక చక రంగంలో కి దిగిన "ఈడి".

హైదరాబాద్, నేటిధాత్రి:

ఎంతటి దూర ప్రయాణమైనా ఒక అడుగుతోనే మొదలుకావాలి. ఎంత పెద్ద గ్రందమైనా ఒక్క అక్షరంతోనే మొదలు పెట్టాలి. అలా మీడియా రంగంలో అలుపెరగని ప్రయాణంతోపాటు, అనేక వార్తలకు కేరాఫ్‌గా నేటిధాత్రి నిలిచింది. అనేక వార్తలను రాసింది. అనేక విజయాలను చూసింది. అనేక సమస్యల పరిష్కారంలో కీలక భూమిక పోషించింది. అనేక చిక్కుముడులను చేదించింది. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చింది. ప్రజా సమస్యలపై అలుపెరగని అక్షర పోరాటం చేసింది. మోదం.. ఖేదం రెండింటినీ సమానంగా తీసుకుంటూ, ప్రజల కోసం, నవ నిర్మాణం కోసం, తెలంగాణ ప్రగతి కోసం పాటు పాటుపడుతోంది. అనేకరకాలైన అక్రమాలను వెలుగులోకి తెచ్చింది. అవినీతిని చీల్చి చెండాడింది. ఆ విజయ పరంపరలో ఇప్పుడు మరో మైలు రాయిలాంటి విజయాన్ని ప్రజలకు అందించింది. నేటిధాత్రి విజయం అంటే అది ప్రజల విజయం. తెలంగాణ ఏర్పడిన తర్వాత సివిల్ సప్లయ్ శాఖలో విపరీతమైన అవినీతి చోటు చేసుకున్నది. ముఖ్యంగా తెలంగాణలో బాయిల్డ్ రైస్ మిల్లర్లు చేసే అక్రమాలు, అవినీతిని నేటిధాత్రి ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వుంది. అందులో భాగంగా ఇటీవల ఓ సంచలనమైన వార్తను నేటిదాత్రి ప్రచురించింది. పదేళ్లు కొంత మంది బాయిల్డ్ రైస్ మిల్లర్లు బియ్యం బొక్కుతున్నారు. రైతుల నుంచి సేకరించిన వడ్లను మింగుతున్నారు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యం పక్కదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వం కళ్లు గప్పి అమ్ముకుంటున్నారు. సివిల్ సప్లై శాఖ అధికారులను మేనేజ్ చేసుకుంటూ వేలాది కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఎగవేశారు. వాటిని నేటిదాత్రి వెలుగులోకి తెచ్చింది. అయితే రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, కేంద్రం నుంచి కూడా ఒత్తిడి మొదలైంది. నేటిధాత్రి కథనం డిల్లీలో ప్రకంపనలు సృష్టించింది. కేంద్రం అడిగినట్లుగా రా రైస్ పెట్టకుండా, బాయిల్డ్ రైస్ ఇస్తామని మభ్య పెట్టే కుతంత్రం ఒకటి నేటిదాత్రి వెలుగులోకి తెచ్చింది. అందుకు సంబంధించి తెరవెనక జరగబోయే బాగోతాన్ని మొత్తం పిన్‌టుపిన్ రాసింది. అంతే తెలంగాణ పారాబాయిల్డ్ రైస్ మిల్లర్ల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా మారింది. ఫుడ్ కార్పోరేష్ ఆప్ ఇండియా మేనేజర్‌తో సంప్రదింపులు, ఒప్పందాలు, చెల్లింపుల విషయాన్ని నేటిధాత్రి పూస గుచ్చినట్లు రాసింది. అంతే ఒక్కసారి ఉలిక్కిపడిన ఎఫ్‌సిఐ మేనేజర్ చేతులెత్తేశారు. దాంతో దారి లేకుండాపోయిన మిల్లర్లు కొత్త ఎత్తుగడ వేయకముందే కేంద్రం రంగంలోకి దిగింది. ఈడీ రాష్ట్రానికి వచ్చింది. ప్రభుత్వాన్ని మోసం చేసిన మిల్లర్ల భరతం పట్టేందుకు రంగంలోకి దిగింది. ఒక్కసారిగా మిల్లర్లలో కలకలం రేగింది. ఇంత దూరం వస్తుందని మిల్లర్లు కలలో కూడా అనుకోలేదు. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్దితి ఎదుర్కొలేదు. గత పదేళ్లు కూడా ఈడీదాకా సమస్య పోలేదు. మొదటిసారి నేటిధాత్రి మూలంగా మొత్తం వ్యవహారం కేంద్రానికి చేరింది. దాంతో ఈడి కదిలింది. యంత్రాంగం అంతా తెలంగాణకు చేరింది. అక్రమ మిల్లర్ల కుటుంబాలు, వారి బందువుల ఇళ్లలో సోదాలు ఏక కాలంలో మొదలు పెట్టింది. నిజాయితీ రైతుల నుంచి తీసుకున్న వడ్లను బియ్యం చేసి ప్రభుత్వానికి అందించాల్సింది పోయి, మోసం చేస్తూ వచ్చారు. ఇప్పుడు పాపం పండింది. మొదటికి వచ్చింది. ఈడీ దాడుల దాకా వచ్చింది. ఇంత దూరం వస్తుందని అనుకోలేదు. కాని పరిస్దితులు ఎప్పుడూ ఒకేలాగా వుంటాయన్న భ్రమలో ఇంత కాలం మిల్లర్లు చెలరేగిపోయారు. సమారు 15లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం మింగేశారు. అత్త సొమ్మే కదా అమ్ముకుంటే ఏమౌతుందనుకున్నట్లు , ప్రభుత్వ బియ్యాన్ని అమ్ముకున్నారు. మెడ మీద కత్తి వాలేసరికి ఎఫ్‌సిఐ మేనేజర్‌తో జరిపిన సంప్రదింపులపై నేటిధాత్రి కథనం రాసింది. దాంతో ప్లాన్ ఏ ఆగిపోయింది. తప్పు చేయాలనుకున్న వారు అదును కోసం ఎలాగైనా ఎదురుచూస్తారు. వారికి తప్పు చేయకుండా మార్గం లేదు. అంటే తప్పు మీద తప్పు చేశారు. దాన్ని సరిదిద్దుకోవాలంటే కూడా మరో తప్పునే ఎంచుకుంటున్నారు. నిజానికి నిజాయితీగా కూడ తాము తప్పు చేశామని ప్రబుత్వానికి చెప్పొచ్చు. గతంలో తప్పు జరిగింది. సరిదిద్దుకునే అవకాశమివ్వండని ప్రభుత్వాన్ని అర్ధిస్తే బాగుండేది. ఎందుకంటే ప్రభుత్వాన్ని తాము శాసించే స్దాయిలో వుండాలనుకోవడం మిల్లర్ల నైజం. మిల్లర్లంతా కలిసి సమ్మెకు దిగితే ప్రభుత్వమే దిగిరావాలనుకునే రకం. అందవల్ల ప్రబుత్వాన్ని కాదని, ఎఫ్‌సిఐ అదికారితో రాయభారం నడిపేందుకు అంతా సిద్దం చేసుకున్నారు. ఒప్పందాలు కుదుర్చుకున్నారు. నేటి దాత్రి మూలంగా ప్లాన్ ఎదురు తన్నింది. అప్పుడైనా మారుతారా? అంటే మారలేదు. అదే అదికారి మరో సలహా ఇస్తూ ప్లాన్ బి వేసినట్లు నేటిదాత్రికి సమాచారమందింది. అంతే ఇక మళ్లీ నేటిధాత్రి మరో కథనం రాసింది. ప్లాన్ ఏ ఫైయిల్ అయితే, ప్లాన్ బి అనే శీర్షికతో ఆ కథనం వచ్చింది. ఇక లాభం లేదనుకున్న ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ పూర్తిగా చేతులెత్తేశారు. ప్లాన్ బి అనేది మరీ చిత్రం. ప్రపంచంలో అలాంటి విచిత్రం మరొకటి వుండదు. తెలంగాణ బాయిల్డ్ అక్రమ మిల్లర్ల వద్ద ప్రస్తుతం ఒక్క వడ్ల గింజ లేదు. ఒక్క బియ్యపు గింజ కూడా లేదు. కాని ప్రభుత్వం గతంలో కేంద్రానికి రాసిన ఉత్తరాన్ని పట్టుకొన్ని మళ్లీ కేంద్ర మంత్రితో మంతనాలు జరపాలని అనుకున్నారు. అయినా ఆ ఉత్తరం ఇప్పుడు రాసింది కూడా కాదు. గతంలో ఎప్పుడో తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాసింది. తాము ఈసారి ఈ పదిహేను లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ పెట్టేందుకు అంగీకరించండి. భవిష్యత్తులో ఇక ఎప్పుడూ ఇలా మరోసారి కోరము. ఇప్పటికైనా ఒక్కసారి అనుమతించండి. అని ఆ ఉత్తరం సారాంశం. అంటే మిల్లుల్లో ఒక్క వడ్ల గింజ లేకపోయినా, మళ్లీ ప్రభుత్వాన్ని మోసం చేసేందుకు అప్పటి ఉత్తరం పట్టుకొని వెళ్లే ప్రయత్నం చేశారు. అయితే అందుకు కూడా కొంత సమయం కావాలని కోరి, కేంద్రం అనుమతి తెచ్చుకోవాలని ఎత్తుగడ వేశారు. ఇక్కడే అసలు పాయింట్‌ను నేటిదాత్రి పట్టుకున్నది. ఈ మిల్లర్ల దగ్గర ఒక్క గింజ లేకున్నా ఎలా ఇస్తుందనేదానిని పూసగుచ్చినట్లు వార్త రాసింది. రేపు రాబోయే సీజన్‌లో రైతులనుంచి వడ్లు సేకరించి, వాటిని బియ్యంగా మార్చి ఫుడ్ కార్పోరేషన్‌కు ఇస్తారట. అప్పటి వరకు సమయం కావాలట! అసలు విషయాన్ని వెలుగులోకి తేవడంతో మిల్లర్ల గుట్టు బైట పడింది. కేంద్రం సీరియస్ అయ్యింది. లేని బియ్యం కోసం వచ్చే సీజన్ వరకు గడువు ఇచ్చి, అప్పుడు బియ్యం ఇచ్చేదాక గడవు ఇవ్వడం అంటే మళ్లీ మోసం చేయడానికి కేంద్రం కూడా అనుమతిచ్చినట్లౌవుంది. నేటిధాత్రి వార్త రాయకపోతే కేంద్ర పెద్దలు కూడా అంత దూరం ఆలోచించేవారుకాదు. నేటి ధాత్రి ప్రతి విషయాన్ని, మిల్లుర్లు వేసిన ప్రతి అడుగును కల్లకుల్లం చెప్పడం జరిగింది. అంతే కేంద్ర పెద్దలు రంగంలోకి దిగారు. ఈడీకి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వాన్ని మోసం చేసిన బాయిల్డ్ రైస్ మిల్లర్ల పని పట్టేందుకు రంగంలోకి దిగారు. అక్రమ మిల్లర్ల బరతం పట్టే పనిలోవున్నారు. ఆదివారం రాత్రి నుంచి సూర్యాపేట జిల్లా కోదాడ లోని రైస్ మిల్లుకు చెందిన వ్యక్తి బంధువుల ఇంట్లో సోదాలు మొదలు పెట్టారు. ఇక రాష్ట్రమంతా ఈడీ దాడులు మొదలయ్యాయి. ఎంత మంది బైటకు వస్తారో చూడాలి. ప్రభుత్వాన్ని ఎంత మోసం చేశారో అనేది వెలుగులోకి రానున్నది. చూద్దాం. ఏం జరగుతుందో!!




**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999